అంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 తేదీ నుండి చందా రేట్లు
కేవలపత్రిక — 0—25 పైసలు

| | వీజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరమునకు — | రు. 88—00 | 95—20 |
| ఆరుమాసములకు— | రు. 44—00 | 47—60 |
| 3 మాసములకు— | రు. 22—50 | 24—30 |
| 1 మాసమునకు— | రు. 7—50 | — |

ఉదయం **

విజయవాడ
మంగళవారం
24—12—1974
THE ANDHRA PATRIKA
Regd. B / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
నంబరు : 259
పుటలు : 4
వెల : 25 పైసలు



ప్రస్టేజుస్ కలుగు కలిగా వున్నవి
ఎస్. బి. చేకరి & స్టోర్స్
ఎలక్ట్రికల్ మెటీరియల్స్ సప్లయిర్స్, కాల్: 21711—2.
గుంటూరు - 1
ప్రస్టేజుస్, మూతన సంవత్సర కేరులు, మరు రకముల డిజైనులలో అందంగా తయారుచేయబడి అమ్మకమునకు సిద్ధంగా వున్నవి. మారుపోరు రకములలో అర్థరు మీద తయారుచేసి యివ్వగలము. మా స్టోరాన్‌కు ఒకసారి దయచేయండి. టాస్కెట్లు, కేరులు, బ్రెడ్స్, బర్స్ అన్ని రకముల స్టీట్లు లభించును.


## ఎగుమతులు పెంపు కల్తీ నిరోధం సాధనకు ప్రభుత్వానికి వర్తకుల తోడ్పాటు: ప్రధాని ఉద్బోధ

"ఏవిటా కేకలూ! యిదే వన్నా మీ పార్లమెంటు కున్నారా?"

న్యూఢిల్లీ, డిసెంబరు 23 : ఎగుమతులు పెంచడానికి వర్తక, వాణిజ్య వర్గాలవారు ప్రభుత్వానికి సహాయపడాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు కోరారు.

ఏ. ఐ. సి. సి. జాతీయ ప్రచార సంఘం ఏర్పాటుచేసిన "విన్న వర్తకుల" ఎదుట సభను ప్రారంభిస్తూ, భారత్ నుంచి ఎగుమతులు పెంచడానికి యథాశక్తి తోడ్పడి నిలువనున్న విదేశీమారకం ఆర్జనకు చిన్న వర్తకులు, పెద్ద వర్తకులు కూడా ప్రభుత్వానికి సహాయపడవలసిన అవసరమున్నదని ఆమె అన్నారు.

అంతర్జాతీయ విపణిలో చక్కెర ధర పెరిగిందని, అందువల్ల మిఠాయిలు తయారు చేసేవారు మిఠాయిల్లో చక్కెర తక్కువగా ఉపయోగించి మిగిలిన చక్కెరను ఎగుమతి చేసే వీలు కల్పించాలని శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

సాంఘిక, ఆర్థిక బలహీనతలను తొలగిస్తే భారత్ శక్తిమంతం కాగలదని, ప్రతి వారు నిజాయితీతో, బాధ్యతాయుతంగా తమ పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

అవినీతి పేరిట జరిగే ఆందోళనలు దేశానికి మంచికన్నా చెడుపే ఎక్కువ చేస్తున్నాయని ఆమె విమర్శించారు. భారతీయ సమాజం బ్లాక్ మార్కెటింగ్, అక్రమ లాభార్జన, అక్రమ నిల్వలు, పరిపాలనా సంబంధమైన, రాజకీయ సంబంధమైన అవినీతి వంటి దురాచారాలతో నిండిపోయి ఉన్నదన్న భావం ఈ ఆందోళనల వల్ల విదేశాలకు కలిగే అవకాశం ఉన్నదని ఆమె హెచ్చరించారు.

ప్రతి దేశంలోను కొంతో కొంత అవినీతి ఉన్నదని, కాని మరకమల్లే పెట్టి, మనల్ని మనమే అప్రతిష్ఠపాలు చేసుకోవడం తగదని ఆమె అన్నారు.

అవినీతిని తుడిచి పెట్టడానికి ప్రభుత్వం యావచ్ఛక్తితో కృషి చేస్తున్నదని, కాని ప్రజల్లో అన్ని వర్గాల సహకరిస్తేనే ఇది సాధ్యమవుతుందని శ్రీమతి గాంధి చెప్పారు.

సమాజంలోని వివిధ వర్గాల మధ్య వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, కాని యిటువంటి చర్యలు వాటిని అనుసరించుటవలన తెలిసివచ్చినదే లాభం కలిగిస్తున్నాయిగాని, ఆశించినంతగా వేత వర్గాలకు లాభం కలిగించడం లేదేమో కనిపిస్తున్నదని ఆమె పేర్కొన్నారు.

పరిశ్రమలు, విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల అభివృద్ధి వల్ల ఈ వ్యత్యాసాలు ఏర్పడడం, పెరగడం జరుగుతున్నదని, కాని మన దేశంలో ఈ వ్యత్యాసాలు యితర దేశాలలోకన్నా చిన్నవిగా ఉన్నాయని శ్రీమతి గాంధి వివరించారు.

కల్తీని గురించి ప్రస్తావిస్తూ, ఈ సాంఘిక దురాచారాన్ని రూపుమాపి తీరాలని, వర్తకులు ఈ లక్ష్యసాధనలో తోడ్పడ వీలున్నదని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా వర్తకులు ఎదుర్కొనే సమస్యల విషయంలో ప్రభుత్వం పూర్తి శ్రద్ధ చూపగలదని ఆమె హామీ యిచ్చారు.

వ్యవసాయం, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రసంగిస్తూ, కల్తీని ఎదుర్కొనడంలో చిన్న వర్తకులు ప్రభుత్వంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

చిన్న వర్తకులు టోకు వర్తకులకు బిల్లులలో ఉన్న దాని కన్నా హెచ్చు మొత్తం చెల్లించరాదని, టోకు వర్తకులు ఉత్పత్తిదారులకు అదనపు డబ్బు చెల్లించరాదని ఇలా చేస్తే ఉత్పత్తిదారులు నిర్ణీత ధరలకే విధిగా వస్తువులను విక్రయిస్తారని, ద్రవ్యోల్బణం, గస్తుదనం తగ్గిపోతాయని శ్రీ జగ్జీవన్‌రామ్ ఉద్బోధించారు.

ఈ సందర్భంలో టోకు వర్తకుల సహకారం పొందడం కోసం వారి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

వర్తకుల ధైర్యానికి స్థైర్యాలను పరిశీలించి నిమిత్తం ప్రచార సంఘంలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

మన్య ప్రాంతాలు గల జిల్లాల కలెక్టర్లు, గిరిజన సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అధికార్ల సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 21వ తేదీన హైదరాబాదు జూబిలీ హాలులో ప్రారంభోత్సవం చేశారు. సభకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

## అస్పృశ్యతను పాటించే వారికి శిక్షలు: పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 : అస్పృశ్యతను పాటించే వారికి జైలు శిక్షతో సహా కఠినమయిన శిక్షను విధించడానికి వీలు కల్పించే బిల్లును పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో ప్రవేశ పెడుతున్నట్లు దేశ వ్యవహారాలమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

అఖిల భారత దళిత జాతుల సమాఖ్యాద్వితీయ వార్షిక మహాసభకు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ షెడ్యూల్డు కులాలు, జాతులవారికి స్థలాలను, భూములను యివ్వడంతోటే సరిపోదని, పనిముట్లు, మొదలయిన వాటిని కొనుగోలు చేసుకోవడానికి వాణిజ్య బ్యాంకులు, తదితర ఆర్థిక సహాయ సంస్థలు వారికిబుణ సహాయం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ సహాయం ద్వారాగాని, స్వచ్ఛంధ సంస్థలవ్యక్తుల విరాళాల ద్వారాగాని, షెడ్యూల్డు కులాలు, జాతులవారు పక్కాయిండ్లు నిర్మించుకోడానికి వీలు కల్పించాలని ఆయన సూచించారు.

### ఆంధ్రప్రదేశ్ ఆదర్శం

షెడ్యూల్డు కులాలు, జాతుల వారికి గృహాల నిర్మాణం విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలవారు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛంద సంస్థల విరాళాల ద్వారా హరిజనుల కోసం మూడు వేల గృహాలను నిర్మించారని, జీవితబీమా సంస్థ బుణ సహాయంతోరాష్ట్ర ప్రభుత్వం 60 వేల గృహాలను నిర్మించినదని ఆయన తెలిపారు.

నాల్గవ పణాళికలో హరిజనులు, తదితర దుర్బల వర్గాల కోసం 172 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టామని ఆయన చెప్పారు. రాష్ట్రాలు మరో 50 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయన్నారు.

హరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రాం అన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆర్థిక స్థితి మెరుగుకు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 23 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచేందుకుగాను, భూములను సంపాదించి వాణిజ్య పంటలు పండించడం సహా పెక్కు చర్యలను తీసుకోవాలని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ కృష్ణారావు సంకల్పించారు.

విశ్వవిద్యాలయం ప్రమాణాన్ని మెరుగు పర్చడానికి పెక్కు చర్యలు తీసుకోబడ్డాయని కాని ప్రభుత్వం యిచ్చే సహాయం ఎదుగూ బొదుగూ లేకుండా పుండిపోయిందని ఆయన నేడిక్కడ చెప్పారు. ఒక దశలో విశ్వవిద్యాలయాలు చెల్లించడం కోసం బ్యాంకు నుంచి వోవర్ డ్రాఫ్టు తీసుకోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

సర్‌జాన్ క్రాఫర్డ్ నాయకత్వాన ప్రపంచ బ్యాంకు బృందం యిటీవలనే విశ్వవిద్యాలయాన్ని, వివిధ పరిశోధనా సంస్థలను సందర్శించిందని డాక్టర్ కృష్ణారావు తెలిపారు. విశ్వవిద్యాలయం పేదస్థితిని తెలుసుకున్న ఈ బృందం, ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు ప్రతిపాదనలు పంపవలసిందిగా కోరిందని ఆయన అన్నారు. ఈ బృందం హామీల పర్యవసానంగా ఆరులేక నీరు కోట్ల రూపాయలుఖర్చు కాగల ప్రతిపాదనలను విశ్వవిద్యాలయం రూపొందిస్తున్నదని, వీటిని త్వరలో ప్రపంచ బ్యాంకు మంజూరుకు పంపిస్తానని ఆయన చెప్పుకొచ్చారు.

కాగా నాణ్యత పెంపుల విత్తనాల ఉత్పత్తి కార్యక్రమం చేపట్టాలని సంకల్పించామని, దీనికి వాణిజ్య బ్యాంకుల నుంచి సహాయం సంపాదిస్తామని ఆయన తెలిపారు. విత్తనాల ఉత్పత్తికి వెయ్యి ఎకరాల భూమిని సమకూర్చవలసిందని ప్రభుత్వానికి విశ్వవిద్యాలయం విజ్ఞప్తి చేసిందని ఆయన అన్నారు. జాతీయ వ్యవసాయ మండలి ఈ కార్యక్రమాన్ని ఆమోదించి, వెంటనే చేపట్టవలసిందిగా ఆదేశించిందని ఆయన వెల్లడించారు.

పాడి పరిశ్రమ బాగా ఉండే ప్రాంతాలలో సంకర జాతి ఉత్పత్తి కార్యక్రమాన్నివాణిజ్యస్థాయిన చేపట్టాలని కూడా విశ్వవిద్యాలయం సంకల్పించిందని ఆయన చెప్పారు.

ఇతర ఆహార పదార్థాల ఉత్పత్తి కార్యక్రమం చేపట్టదగ్గ ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇతర పంటలు పండించడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 25 వేల ఎకరాల భూమిని సంపాదించాలని విశ్వవిద్యాలయం సంకల్పించిందని ఆయన తెలిపారు.

———:o:———

### జనవరి 1న తిరుపతికి యాత్రికుల రద్దీ

తిరుపతి, డిసెంబరు 23 : 1975 జనవరి 1 వ తేదీన శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు విశేష సంఖ్యలో రాగలరని అనుకుంటున్నారు.

దేవస్థానం అధికారులు బ్రహ్మోత్సవం, కళ్యాణోత్సవ, ఆస్థానోత్సవం మొదలైన సేవలను ఇంకా ఇతర వాహనాలను రద్దుచేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ రాజగోపాలరాజు ఈ విషయం వెల్లడించారు. 74 డిసెంబరు 30, 31 తేదీలలోను, 75 జనవరి 1వతేదీన కాటేజీల రిజర్వేషన్ కూడా రద్దుచేశారు. అయితే అవకాశాన్ని బట్టి యాత్రికులకు వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. (వ్య. వి.)

## సిక్కిం, నాగభూమిలపై కమ్యూనిస్టు చైనా కన్ను

డిసెంబర్ 23 సిక్కిం, నాగభూమిపట్ల చైనా తన పన్నుగడను వదలకోబోదని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "పావెత్నా క్రయాగోసయా" నేడు వ్రాసింది

సిక్కింను భారత్ కబళించి వేసిందంటూ భారత్‌పట్ల చైనా విష్ప్రచారం చేస్తున్నదని సిక్కిం, నాగభూమిపట్ల తన ఎత్తు గడలను కప్పిపుచ్చుకోడానికే చైనా ఈ రకముయుద్ధప్రచారానికి దిగినదని ఆ పత్రిక పేర్కొన్నది

సిక్కింలో విమోచన పోరాటాన్ని బలపరచాలన్న తన సంకల్పాన్ని చైనా ప్రకటించిన సంగతిని ఆ పత్రిక గుర్తుచేసింది

"దక్షిణాసియాలో ఉత్కంఠకరమయిన ప్రాంతంలో ఉన్నసిక్కింపట్ల, అంటీపని కాలంలో చైనా ప్రభుత్వంఅమితంగా ఆసక్తిని చూపిస్తోంది. సిక్కింలోని వెల్డాటివారి శక్తులను చైనా నాయకులు యిటీవల సంవత్సరాలలో చురుకుగా బలపరుస్తున్నారు. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలను నడిపిస్తున్నారు. భారతదేశంలోని యితర ప్రాంతాలలో కూడా శాంతికి, రాజకీయ సుస్థిరత్వానికి ముప్పును తీసుకొని రావడానికి పెకింగ్ ప్రయత్నిస్తోంది. బర్మా,థాయిలాండ్‌లలోని పెకింగ్ అనుకూల శక్తులు పరస్పర సహాయ సహకారం కోసం యిటీవల ఒక ఒప్పందాన్ని కూడాకుదుర్చుకొన్నాయి మావోయిస్టుల ప్రేరణకు గురి అయిన తిరుగుబాటుదారులు భారత్, బర్మాలతో చైనాను ఆనుకొని ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం నినాదాలు చేస్తున్నారు. మావోయిస్టులు భవిష్యత్తులో ప్రమాదభరితమయిన రమ పన్నుగడలను వదలుకొంటారని అనుకోడానికి వీలులేదు. నాగభూమిలోనికి కోసం ప్రచార కార్యక్రమాలను ప్రసారం చేయడానికి చైనా భూభాగంలో ఒక ప్రత్యేక రేడియో కేంద్రం కూడా ఏర్పాటయి ఉన్నది. యిటీవల చైనా చెల్లిన నాగా తిరుగుబాటుదారులలో చైనీయులకు నాగభూమిభాషలో శిక్షణయిచ్చే ఉపాధ్యాయులు కూడా ఉన్నారు." అని ఈ పత్రిక తెలియజేసింది.

### ప్రపంచ హిందీ సదస్సు: శ్రీ విశ్వనాథకు సన్మానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 : ప్రపంచ హిందీ సదస్సు సందర్భంగా సన్మానింపబడ్డ 15 మంది ప్రముఖ భారతీయ రచయితల పేర్లను మహాసభ నిర్వాహకులు నేడిక్కడ ప్రకటించారు.

15 భారతీయ భాషలకు చెందినరచయితలను ఇందుకోసం ఎంపికచేశారు.తెలుగుభాషకు సంబంధించి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ సన్మానించబడతారు. ఈ సన్మానసభ జనవరి 13 న నాగపూర్‌లో జరుగుతుంది.

### దక్షిణాసియాలో చిలీ, సైప్రస్ ఘటనలు రాగల ప్రమాదం : బెల్‌గ్రేడ్ హెచ్చరిక

బెల్‌గ్రేడ్, డిసెంబరు 23 : విజంధ దేశాలపై ఒత్తిడి తెచ్చే విధానంలో భాగంగా అమెరికా, రష్యాలు హిందూమహాసముద్రంలో తమ నౌకా దళాలను అభివృద్ధి చేస్తున్నవని యుగోస్లావియా అభిప్రాయపడుతున్నది.

చిలీ, సైప్రస్‌లలో కనిపించినట్లుగా దక్షిణాసియాలో కూడా హిందూమహాసముద్ర ప్రాంతంలోని పరిస్థితులను అందదా చేయాలని ఇక్కడి అధికారవర్గాలవారు గట్టిగా అభిప్రాయపడుతున్నారు.

హిందూమహాసముద్రం ఎంతో కీలకమైన ప్రాంతం కాబట్టి అక్కడి దేశాలతో బలీ పంచి ఘటనలు జరుగవచ్చునని యుగోస్లావియాలోని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



పెడక్‌లోని నవాబ్ చెర్వులో ఈ నెల 20వ తేదీన నాగార్జునసాగర్ స్ట్రీట్ లైట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి శ్రీ బసిరెడ్డి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సభకు అధ్యక్షత వహించారు.

## కాంగ్రెసులోని అవినీతిపై పోరాటం : బెంగాల్ కాంగ్రెసువాదుల విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబరు 23 : కాంగ్రెస్‌లోని అవినీతి, అన్యాయాలు అణచివేతలకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించాలని పశ్చిమబెంగాల్ కాంగ్రెస్‌వాదులు కొందరుమంది విజ్ఞప్తి చేశారు.

శాసన సభ్యుడు, పశ్చిమబెంగాల్ పి. సి. సి. రాజీ ప్రధానకార్యదర్శి శ్రీ కృష్ణకుమార్ శుక్లా నిన్న ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడుతూ అధికారదాహం నుంచి పార్టీని రక్షించడానికి ఈ పోరాటం అవసరమన్నారు.

శాసనసభ్యుడు, మాజీ ముఖ్యమంత్రి బిజయ్‌సింగ్‌నహార్ సభకు అధ్యక్షత వహించారు. సుమారు 200 మంది కాంగ్రెస్‌వాదులు హాజరయ్యారు.

స్వార్థపరులు, అధికార దాహంగల కాంగ్రెస్‌వాదుల నుంచి చిత్తశుద్ధితో పనిచేసేవారు, ఆత్మగౌరవం కాంగ్రెస్ కార్యకర్తలు వేరుపడాలనీ ఆత్మీయ పరిశీలన జరుపుకుని పార్టీ భావి కార్యక్రమాన్ని రూపొందించాలనీ ఈ సమావేశం తీర్మానించింది.

ఆమోదయోగ్యమైనకార్యక్రమాన్నిరూపొందించి, పార్టీ కార్యకర్తలచే అమలు చేయించడంలో ప్రస్తుత బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ విఫలమైందని తీర్మానంలో పేర్కొన్నారు. ఇందువల్ల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు దూరమయ్యారనీ, దపుర్వన్యాయం మితిమీరాయనీ తెలిపారు.

———:o:———

### మణిపూర్‌కు 8 మంది కొత్త మంత్రులు

ఇంఫాల్, డిశంబరు 23 : మణిపూర్ మంత్రివర్గంలో 8 మంది కొత్తమంత్రులు, అందులో ఒకరు మంత్రివర్గంహోదాకలవారు ఈ నెల 26న చేరగలరని ముఖ్యమంత్రి శ్రీ రాజ్‌కుమార్ దోరేంద్రసింగ్ ఇక్కడ వెల్లడించారు. వీరితో మంత్రుల సంఖ్య 19 మంది అవుతారు.

### ప్రధానికి నల్లజెండాలు

బొంబాయి, డిశంబరు 23 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 28న ఇక్కడికి ఐ. ఎన్. టి. యు. సి. 20వ మహాసభకు ప్రారంభోత్సవం చేయడానికి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున నల్లజెండాలు ప్రదర్శించాలని మహారాష్ట్ర సి. ఐ. టి. యు. ద్వితీయ మహాసభ నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు వీరిలా నిరసన తెలియజేయడం చారు.

## రాష్ట్ర పంచాయతీ బిల్లు ముసాయిదా: మంత్రివర్గం ఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 23 : పంచాయతీరాజ్య సమగ్ర బిల్లు ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసింది. జనవరి 3వ తేదీన జరగనున్న రాష్ట్రమంత్రివర్గ సమావేశంలో దీనిని ఆమోదించిన తర్వాత రానున్న శాసన సభా సమావేశంలో దీనిని ప్రవేశ పెట్టడం జరుగుతుంది.

అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, వెంగళరావు సంఘం, నరసింహం సంఘంచేసిన పెక్కు సూచనలను అనుసరించి ఈ బిల్లు రూపొందిందని తెలియ జేశారు.

పంచాయితీరాజ్య పరిపాలనా వ్యవస్థ రాష్ట్రంలో అభివృద్ధివేగానికి తగినట్లుగా లేదని భావించబడిందని, అందుకని దాన్ని పటిష్టం చేయాలని ప్రభుత్వం కోరుతున్నదని అయన అన్నారు. పంచాయితీరాజ్య పరిపాలనా వ్యవస్థతో సంబంధం ఉన్న అధికారులు అనధికారులు మధ్య అధికారాలు సమతూకంగా పంపిణీ అయ్యేట్లు చూడటం ఈ బిల్లుఉద్దేశమని ఆయన చెప్పారు. 'అధికారులు తమకన్నా అధికశక్తిమంతులుగా ఉన్నారని, వారి ముందు తాము దిక్కుతోచనిస్థితిలో ఉంటున్నామని దాదాపు అన్ని జిల్లా పరిషత్‌ల అధ్యక్షులు ఫిర్యాదు చేస్తున్నారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్లు, పరిషత్ అధ్యక్షుల మధ్య నిప్పుడూ ఘర్షణ జరుగుతూనే ఉంటున్నదని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన పంచాయితీరాజ్య సంస్థ దీనిమూలంగా విఫలమైపోయిందని ఆయన వివరించారు.

ఈ బిల్లులో పెక్కు తీవ్ర చర్యలు పొందుపర్చాలని సంకల్పించబడిందని అధికార ప్రతినిధి అన్నారు. పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక పరకు ఎన్నికల పద్ధతి మార్చాలని సంకల్పించబడింది. కేవలం గ్రామ పంచాయితీ సభ్యులుగానే, పంచాయితీలోని ప్రజలందరూ కలిసి సమితి అధ్యక్షుడ్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పంచాయితీ అధ్యక్షుని ఎన్నిక పరకు ఎన్నికల పద్ధతి మార్చాలని సంకల్పించబడింది. కేవలం గ్రామ పంచాయితీ సభ్యులుగానే, పంచాయితీలోని ప్రజలందరూ కలిసి సమితి అధ్యక్షుడ్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

### సరాసరి ఎన్నిక

కోటబొమ్మాళి, డిశంబరు 23 : స్థానిక స్వపరిపాలనా వ్యవస్థల ఎన్నికల విధానంలో మార్పులు ఉంటాయని, సరాసరి ఎన్నికల విధానం ప్రవేశపెడతారని, పంచాయితీరాజ్య సంస్థలకు మరిన్ని అధికారాలు యిస్తారని మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాసు యిడితో బహిరంగ సభలో చెప్పారు.

## కాంగ్రెస్ నుంచి ఇద్దరి సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 23 కొయిలకుంట్ల నుంచి రాష్ట్ర శాసనసభకు జనవరి 5వ తేదీన జరగనున్న ఉపఎన్నికలో కాంగ్రెస్ అధికార అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందు కు శ్రీయుతులు బి రామస్వామిరెడ్డి (కాంగ్రెసు క్రియాశాఖ సభ్యుడు) క్రొత్త సుబ్బారెడ్డి (టిక్కెట్ కోసం దరఖాస్తు పెట్టిన వ్యక్తి)ని ఆరు సంవత్సరాలపాటు కాంగ్రెస్ నుంచి ఏ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ సస్పెండ్‌చేశారు

———o———

హైదరాబాదు, డిశంబరు 23 విదేశాంగ శాఖ విధాన నిర్ణాయక సంఘం అధ్యక్షులు శ్రీ జి పార్థసారథి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు

## సిరియాలో సైన్యంఅప్రమత్తత ఇజ్రేల్ దాడుల ప్రమాదం

బేరూట్, డిశంబరు 23 : సిరియాలో సైనిక దళాలను అప్రమత్తం చేశారు. సైనికులకు సెలవులు రద్దు చేశారు. సివిల్ సర్వీసు సిబ్బంది సెలవులను కూడా రద్దు చేశారు.

బేరూట్ పత్రిక 'అల్‌లివా" పై విధంగా నేడు తెలియజేసింది. పాలస్తీనా విమోచనోద్యమంతో ఈ పత్రికకు సన్నిహిత సంబంధాలు ఉన్నవి.

ఈ నెలాఖరులో సెలవు రోజులలో గోలాన్ పెద్ద యెత్తున సిరియాపై దాడులు జరుపవచ్చునన్న అనుమానంతో సిరియా ప్రభుత్వం ముందు జాగ్రత్త కోసం ఈ చర్యలు తీసుకున్నది.

ఈ నెలాఖరులో క్రిస్మస్, ఈద్ అల్—అజా, హజ్రత సంవత్సరం సందర్భంలో సెలవులు వున్నాయి. ఇవి 24 నుంచి జనవరి ఒకటవ తేదీ వరకు వుంటాయి.

ప్రభుత్వ శాఖల నన్నింటిని అప్రమత్తం చేశారు. రాజధాని నగరమైన డమాస్కస్‌కు నిత్యావసర వస్తువుల సరఫరా కొనసాగేటట్లు తగు చర్యలు తీసుకున్నారు.

గత కొద్ది రోజులుగా రాజధాని నగరంపై విమానాల గస్తీని ఎక్కువ చేశారు. లిబియా పత్రికలలో కూడా ఇలాంటి వార్తలు ప్రచురించారు.

లెబనాన్ సరిహద్దులలో రక్షణ ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

లెబనాన్ తీరంలోగల పాలస్తీనా స్థావరాలపై నౌకలలో వచ్చి దాడులు జరపడానికి ఇజ్రేల్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం చేరింది.

సిడాన్, బరూదా, లిల్‌పట్టణం సమీపంలో విస్ఫోటక ఇజ్రేలీ టార్పెడో పడవలు, హెలికాప్టర్లు కనిపించాయి.

ఇజ్రేల్ సరిహద్దులకు సమీపంలోవున్న దమాస్కస

## గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. మార్గశిర శు. దశమి :

1974వ సం.డిసెంబరు 24 మంగళవారం మంగ: శు. దశమి : సా. 4.28. అశ్విని : రా. 1.01, వర్జ్యం : రా. 8.51 మొదలు 10.31 వరకు.

1974వ సం. డిసెంబరు 25 బుధవారం బుధ: శు. ఏకాదశి: సా. 4.28, భరణి : రా. 1.20, వర్జ్యం : ప. 10.45 మొదలు 12.22 వరకు.

**శివలెంక శంభుప్రసాద్**
సంపాదకుడు
(1938 — 1972)

# ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
నరయణము కరమ ధర్మపథముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. మార్గశిర శు. దశమి
మంగళవారం

## భూటాన్

—:o:—

1949లో జరిగిన భారత్ - భూటాన్ ఒప్పందం ప్రకారం భూటాన్ అంతరంగిక వ్యవహారాలలో భారతదేశం కలిగించుకోదు. విదేశీ వ్యవహారాలలో మాత్రం భూటాన్ ప్రభుత్వం భారత ప్రభుత్వంయొక్క సలహా తీసుకుంటుంది. సిక్కింవలెనే ఈ చిన్న దేశం కూడా సరిహద్దులలో ఉన్నది కనుక భారతదేశం భద్రత, రక్షణలకి భూటాన్ భద్రత, రక్షణ అన్ని విధాలుగానూ ముఖ్యం. సిక్కిం ప్రజా ప్రతినిధులు భారతదేశంతో సహ రాజ్య సభ్యత్వాన్ని కోరారు. దీనికి భారతదేశం అంగీకరించింది. చిన్న దేశాన్ని ఒక దానిని పెద్ద దేశం కబళిస్తోందన్న ఆరోపణ వెలువడక పోలేదు. నేపాల్‌లో భారతదేశానికి వ్యతిరేకంగా కొన్ని ప్రదర్శనలు జరిగాయి. నేపాల్ చైనాతో కూడా స్నేహంగా ఉంటూ వస్తున్న దేశం కనుక కావచ్చు. ఈ ప్రదర్శనలు భారతదేశంలో తీవ్రమైన ఆందోళన కలిగించాయి. భూటాన్‌లో భారతదేశానికి వ్యతిరేకంగా అల్లర్లు జరుగలేదు. ఆ దేశంలో భారతదేశం పట్ల ఉన్న విశ్వాసానికి ఇదొక నిదర్శనం అనవచ్చు. జిగ్మిసింగ యవాంగుచుక్ రాజు ప్రస్తుతం భారతదేశం వర్యటిస్తున్నారు. ఆయన ప్రధానమంత్రితో బాటు కలసి చేసిన పత్రికా ప్రకటనలో స్నేహభావం స్పష్టంగా కనిపిస్తుంది. రెండు దేశాలూ అన్ని రకాల సంబంధబాంధవ్యాలనీ పెంచుకొనటానికి నిశ్చయించుకున్నాయి. రెండు దేశాల మధ్య అన్ని విషయాలని గురించే ఒకే అభిప్రాయం ఉన్నట్లు ఈ ప్రకటన తెలుపుతోంది. భూటాన్ నాల్గవ పంచవర్ష ప్రణాళిక 1976 ఏప్రిల్‌లో మొదలవుతుంది. దీనికి కూడా గతంలో లభించినట్లే సహాయం అభించగలదని భారతదేశం హామీ ఇచ్చింది. మూడవ పంచవర్ష ప్రణాళిక మీద అయిన రు. 35.5 కోట్ల రూపాయలలో రు. 33 కోట్లు భారతదేశం భరించింది. చుకా జలవిద్యుచ్ఛక్తి కర్మాగానికి, పగ్లీ సిమెంటు కర్మాగానికి అయ్యే రు. 80 కోట్ల ఖర్చుకి భారతదేశం సహాయం చేస్తుంది. ఈ రెండు దేశాల మధ్య స్నేహానికి అనవసరమైన భంగపాటు కలుగకుండా సాగిపోవటం ముదావహం. భూటాన్ మరింత అభివృద్ధి కావాలని భారత దేశం కోరుతోంది.

## సేలం ఉక్కు కర్మాగారానికి 1974 లో కేటాయింపు లేదట

మద్రాసు, డిశంబరు 23 : సేలం ఉక్కు కర్మాగారానికి 1974లో కేంద్రం ఎలాంటి మొత్తాన్ని కేటాయించలేదు. ఆర్థికమైన చిక్కులవల్ల ఈ కర్మాగార నిర్మాణం ఆలస్యం అవుతున్నదని అమీరనాడు ప్రభుత్వానికి కేంద్రం తెలియపరచింది.

పరిశ్రమల మంత్రి శ్రీ మాధవన్ నేడు విషయాన్ని శాసనసభలో వివరిస్తూ ఈ కర్మాగారం నిర్మాణాన్ని త్వరితం చేయాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరుతున్నదని కూడా చెప్పారు.

### లారీలకు పర్మిట్లు

తమిళనాడు ప్రభుత్వం 500 లారీల మీ. కు మించిన దూరానికి లారీలకు పర్మిట్లు ఇవ్వడంపై ఉన్న నిషేధాన్ని తొలగించినట్లు రవాణా శాఖా మంత్రి శ్రీ రామచంద్రన్ శాసనసభలో ప్రకటించారు. కేంద్రం సూచనైన ఈ నిర్ణయం జరిగినట్లు వివరించారు.

## పేదలకు న్యాయ సహాయం చేసేబిల్లు : కేంద్రమంత్రి వివరణ

కొచ్చిన్, డిశంబరు 23 : న్యాయస్థానాలలో వాదించుకోవానికి పేదలకు సహాయం చేయడానికి వీలుగా శాసనాన్ని రూపొందించామని దీన్ని పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రవేశపెడతామని కేంద్రన్యాయశాఖ సహాయమంత్రి డాక్టర్ నరోజిని మహిషి చెప్పారు.

నిన్న ఇక్కడ కేరళరాష్ట్ర న్యాయవాదుల సంఘం వార్షిక మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ ఆమె పై విధంగా చెప్పారు. డబ్బుగలవారే న్యాయస్థానాలకు వెళ్ళి ప్రయోజనాలు పొందగలుగుతున్నారని, న్యాయవ్యవస్థలో సంస్కరణలు తేవడం ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఈ దృష్టితోనే పేదలకు న్యాయ సహాయం చేయాలని ప్రభుత్వం సంకల్పించి ఈ శాసనం తెస్తున్నదని ఆమె వివరించారు.

కేరళహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. గోవిందన్‌నాయర్ ఈ సభకు అధ్యక్షత వహించారు.

సమాజంపట్ల న్యాయవాదుల బాధ్యతలు గురించి కేంద్రమంత్రిణి వివరించారు.

సాంఘిక భద్రతను, వ్యక్తిస్వేచ్ఛను కాపాడటానికి ప్రయత్నించాలని న్యాయవాదులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ప్రతి చిన్న విషయానికి కోర్టులకు రావడం ఇష్టము దురదృష్టకరమైనదని, ఈ విషయంలో న్యాయవాదులు వారి పార్టీలకు నచ్చచెప్పాలని ఆమె సూచించారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కె.కె. మాథ్యూ కూడా ఈ సభలో ప్రసంగించారు.

—:o:—

## అద్దెవర్కింగ్ రైస్ మిల్లర్ల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 23 : ఆంధ్రప్రదేశ్ బియ్యం మరల యజమానులు మంగళవారం రాష్ట్ర అద్దె వర్కింగ్ రైసు మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీ తుమ్మల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో సమావేశమై అన్ని జిల్లాలలోను అద్దె వర్కింగ్ మిల్లర్లను ట్రేడింగ్ మిల్లర్లుగా మార్చాలని కోరుతూ తీర్మానించారు. మిల్లు లేవిత్తే అధికారులు చేస్తున్న బలుసును నిరసిస్తూ కూడ తీర్మానించారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు, పౌర సరఫరా శాఖ కమీషనర్‌కు సంఘంవారు విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు. వారు మిల్లు యజమానుల కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామన్నారు. ఈ విషయం ప్రభుత్వోద్యోగులు, అద్దె వర్కింగ్ రైస్ మిల్లర్లు కూడా గ్రహించుకుని, రైతులకు, ప్రజలకు ఏ విధమైన యిబ్బందులు లేకుండా పరస్పర సహకారంతో వ్యవహరించవలసిదిగా రాష్ట్ర సంఘంవారు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుని రాయబార వర్గం కలిసి కోటాను మించి వాడుకున్న యూనిట్లకు రాలుగు రెట్లు జరిమానా చేసే విధానాన్ని గురించి పరిశీలించగోరారు. విద్యుత్ కొరతవల్ల అది తప్పదని, ధాన్యం, సిండిమిల్లులకు మామూలుగా— అనగా 50 శాతం కోత లేకుండా— నవంబరు నుండి మార్పు చేసినట్లు ఆయన చెప్పారు. ఇకముందు కోటాను నిర్ణయించడంలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలు ప్రాతిపదికగా తీసుకోవడానికి అంగీకరించినారని శ్రీ వెంకటసుబ్బయ్యవాస్తున్నారు.

## కొత్తగూడెంలోహర్తాల్

కొత్తగూడెం, డిశంబరు 23 : ఇద్దరు కాంగ్రెస్‌నాయకులను—రాయమల్లు, ఎల్లయ్య అనేవారిని— రాజకీయ ఉద్దేశ్యాలతో 18 వ తేదీన హత్యచేశారని, అందుకు నిరసనగా హర్తాల్ జరుపవలసిందిగా తాండూరు బొగ్గుగని కార్మిక యూనియన్ (ఐ. ఎన్. టి. యు. సి) ఇచ్చిన పిలుపునుసరించి ఇక్కడ సంపూర్ణ హర్తాల్ జరిగింది. హోటళ్ళు, సినిమా థియేటర్లు మూసివేయబడినవి. 10,11 ఇంక్లైడ్ కార్మికులు రెండవ రోజు కూడా పనికి హాజరుకాలేదు. హత్యకావింపబడిన ఇరువురికి గౌతంపూరులో అంత్యక్రియలు జరిపారు. ఈ అంత్యక్రియల సందర్భంగా జరిగిన పూరేగింపులో వేలాది ప్రజలు 20 లారీలలో యువజన కాంగ్రెసువారు పాల్గొన్నారు.

## బెంగుళూరులో పొగమంచు

మద్రాసు, డిశంబరు 23 : మద్రాసు—బెంగుళూరు మధ్య ప్రయాణం చేసే ఆర్వో విమానం నేటి ఉదయం 6.45 గంటలకు ఇక్కడ నుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్ళింది. ఇక్కడ పొగమంచువల్ల దాదాపు గంటసేపు విమానాశ్రయంచుట్టూ తిరిగి చివరకు ఇక్కడకు వచ్చింది. ఆ తర్వాత 8.50 గంటలకు మరల బయలుదేరివెళ్ళింది.

మద్రాసు, డిశంబరు 23 : కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ నరోజినీమహిషి ఢిల్లీనుంచి కొచ్చిన్ వెడుతూ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

## అభిమాన సంఘములకు విజ్ఞప్తి

ఆర్యా, ది 11—12—74 తేదీన ఆంధ్రపత్రికలో విజయనిర్మలగారి ప్రకటన చూచి మేము చాలా విచారించినాము.

అభిమాన సంఘములవారు కళా సేవ చేస్తూ సినీరంగాన్ని అభివృద్ధి చేయవలసి నటువంటివారు, ఇతర నటీనటులను వారు చిత్రములపై దుష్ప్రచారములు చేయుట అంత మంచిదనికాదు.

ఈ నాడు మన చిత్ర పరిశ్రమలో శ్రీ కృష్ణగారు చేస్తూన్నటువంటి సేవను మనము ఎంతో గర్వించదగ్గ విషయం.

ఇకనైనా ప్రతి సంఘములవారు ప్రతి కళాకారుని గౌరవిస్తూ చిత్ర పరిశ్రమను అభివృద్ధిలోనికి తీసుకొని రావలసిన బాధ్యత మన అభిమాన సంఘముల మీద ఆధారపడి ఉన్నదని తలుస్తూ ఉన్నాము.

వలివేటి రామకృష్ణారావు, ఎన్. టి. ఆర్. ఆర్ట్స్ ఎసోసియేషన్ అధ్యక్షుడు, మాజీపీడు.

## గుంటూరులో ప్రభుత్వ కళాశాల ఆవశ్యకత

ఆర్యా, మన రాష్ట్రములోకెల్ల పెద్ద పట్టణాలలో ఒకటియైన గుంటూరులో బాలురకు ప్రభుత్వ కళాశాల లేదన్నది నగ్న సత్యం. గుంటూరు పౌరులు ప్రభుత్వానికి చెల్లించే పన్నులా చాలా అధికం. ప్రస్తుతము వివిధ మేనేజిమెంటులచే నడుపబడుచున్న కళాశాలలు నాలుగు, ఇవికాక బారికంకరు మాత్రమే పరిమితమైన ఒక ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థుల అవసరాలను తీర్చలేక పోతున్నవి. కొన్ని కళాశాలలు ప్రవేశ రుసుముతో బాటు విరాళములను కోరుతున్నందువలన బలహీన వర్గాల విద్యార్థులు, కళాశాలలలో ప్రవేశము సంపాదింప లేకున్నారు. అదే విధముగా, విరాళములనొసగే శక్తి యున్నవు డిగ్రీ క్లాసులలో సీట్లు పరిమితమయి నందువలన పలో వర్గము వారుసూ ప్రవేశము సంపాదింప లేకున్నారు. గుంటూరు వంటి మహాపట్టణములో పెరుగుతున్న జన సాంద్రతతో బాటు విద్యాసౌకర్యములు పెంపు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. పేద, బలహీన వర్గాల సంక్షేమానికి కంకణం కట్టుకున్న మన ప్రభుత్వము అత్యవసర ప్రాధాన్యత గుంటూరులో కనీసం ఒక డిగ్రీ కాలేజీని ప్రారంభించటం సమంజసమే కాదు, సముచితం కూడా.

డి. నాంచారయ్య, శ్రీ దామోదరం సంజీవయ్య సేవాసమితి ప్రెసిడెంటు, సంజీవయ్యనగర్, గుంటూరు 2.

## బూర్గంపహాడ్‌లో పేపరుమిల్లు

ఆర్యా, బూర్గంపహాడ్ ఒక తాలూకా కేంద్రం. కానీ యిది చాలా వెనుకబడిన ప్రాంతము. యిచ్చట పట్టుమని నది లేదు. పేపరుమిల్లు ఏర్పడితే ఎంతో అందరికీ ఉపాధి కలిగి పుష్కల జీవనం సాగుతుంది. ఇచ్చట పేపరు మిల్లు స్థాపించినట్లైతే కొంత నిరుద్యోగ సమస్య తీరును.

శ్రీరాముల జోగారావు, బూర్గంపహాడ్, ఖమ్మం జిల్లా.

## ప్రజాస్వామ్యం

ఆర్యా, జయప్రకాశ్ ఉద్యమం ఎల్ల దేశంలో ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడిందని కాంగ్రెసు పార్టీ నాయకులు పదేపదే విమర్శిస్తున్నారు.

కాంగ్రెసు పార్టీలో చీలిక ఏర్పడిన నాటి నుండి నేటిదాకా తమ అధికార కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలే జరుపుకోలేక ఒక వ్యక్తి యిష్టాయిష్టాలపై ఆధారపడి కేంద్ర పార్టీ అధ్యక్షుడుగా ఒకరు నియమింపబడుతుంటే, ఆ అధ్యక్షునిచే ముద్రవేయబడినవారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా చెలామణి అవుతున్నారు. ముద్రవేయబడిన రాష్ట్రపార్టీ అధ్యక్షుడు జిల్లా కమిటీలకు మరి కొందరికి ముద్రవేస్తున్నారు. ఎన్నికలే ఎరగని తమ పార్టీతంతు యిలా ఉండగా ప్రజాస్వామ్యాన్ని గూర్చి ఎవరికో చెప్పబోవటం వింతగా వుంది.

వివరణ లేకుండా 16,825 మందిని అంతరంగిక భద్రతా చట్టం క్రింద జెయిళ్ళలో నిర్బంధించబడిన దేశంలో యింకెక్కడి ప్రజాస్వామ్యం ?

తుల్ మోహన్‌రామ్‌లు, నగర్‌వాలాలు దండిగా ఉన్న మనదేశానికి జయప్రకాష్ ఉద్యమం ఎంతైనా అవసరమే

జయప్రకాష్ ఉద్యమం విజయవంతమైనా కాకపోయినా గొర్రెదాటుడు ప్రజాస్వామ్యానికి సవాలుగా, ప్రజలలో భావచైతన్యాన్ని, సంఘటిత శక్తిని కలిగించేదిగా పని చేసితీరుతుంది, రక్తపాత రహిత విప్లవానికి దారి తీస్తుంది.

దాపులారి సోమశేఖరరావు, కార్యదర్శి, గుంటూరు జిల్లా భారతీయ లోక్‌దల్, కృష్ణకనగర్, తెనాలి

## మాఊరిసమస్య

### చిట్టూరు కొరత

(10రూ.లుబహుమతి పొందినలేఖ)

ఎనిమిదివేల జనాభా గల మా పూరికి సవుపుల ఆసుపత్రి లేదు. ఆసుపత్రి వాలుగు మైళ్ల దూరంలో ఉంది.

వై. వి. నాంచారయ్య, చిట్టూరు పోస్టు, వయా : కాజ, దివి తాలూకా, కృష్ణా జిల్లా, పి. కో. 521150.

### మామిడిపల్లి సమస్య

మా పూరుచుట్టూ ఏరు. ఏటికి వంతెన లేదు. వానాకాలంలో ఇతర పూళ్ళతో మా పూరికి సంబంధం ఉండదు.

డి. బాబురావు, మామిడిపల్లి, సాలూరు తాలూకా, శ్రీ. కా. జి.

### చర్ల ఆసుపత్రి

మా పూరి ప్రభుత్వ ఆసుపత్రితో రోగులకి తగిన సౌకర్యాలు లభించటంలేదు.

ఎమ్. జానకి, చర్ల, వయా భద్రాచలం, ఖమ్మం జిల్లా.

## విదేశీ పెట్టుబడిగల మందుల సంస్థల జాతీయం : శాస్త్రవేత్తల సభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 23 : విదేశీపెట్టుబడులు కలిగివున్న దేశంలోని మందులతయారీ సంస్థలన్నింటినీ జాతీయం చేయాలని ప్రముఖ శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు విజ్ఞప్తి చేశారు.

నిన్న యిక్కడ జరిగిన జాతీయ మహాసభలో ఏకాభిప్రాయం ఆమోదిస్తూ, మందుల పరిశ్రమపై విదేశీ ఆధిపత్యంవల్ల మందుల ధరలు పెరిగి, విదేశీమారకద్రవ్యం ఎక్కువగా ఖర్చు అయిపోవడానికి దారితీస్తున్నదని ఆందోళన వెలిబుచ్చారు.

"ఇది దేశంలో విజ్ఞానశాస్త్రీయ పోటీ పెరగడానికి అవరోధంగా వున్నది. సహేతుకమైన ధరలకు అత్యవసర మైన మందులు అసంఖ్యాక ప్రజానీకానికి లభింపచేయాలన్న సాంఘిక బాధ్యతను నెరవేర్చే విధంగా మందుల సంస్థ అభివృద్ధి చెందడాన్ని ఇది నిరోధిస్తున్నది" అని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

విదేశీ పెట్టుబడులున్న మందుల సంస్థలు దేశంలో 71 దాకా వున్నవని తెలుపబడింది.

మందుల టోకు సంపిణిని జాతీయం చేసి కేంద్రీకృతమైన సహకార సంస్థకు, ఈ సంపిణి బాధ్యత అప్పగించాలని కూడా ఈ సభ సూచించింది.

అన్నిరకాల మందుల దిగుమతి ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా జరగాలని కూడా కోరింది. దేశంలో ఆరోగ్యరక్షణ ప్రభుత్వం, సమాజం బాధ్యతగా స్వీకరించాలని, దీనిని కీలక ప్రణాళికలో అంతర్భాగం చేయాలని కూడా ఈ సభ సిఫార్సు చేసింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు స్థాయిపెంచాలని, వ్యాధి నిరోధం, చికిత్సకు తగిన నిధులు కేటాయించాలని కోరింది.

—:o:—

## ఆఫ్ఘనిస్తాన్‌కు కొత్త రాజ్యాంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 23 : ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రజాస్వామిక, అభ్యుదయకరమైన నూతన రాజ్యాంగం ముసాయిదా పరిశీలనలో కలదని ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు దావూద్ చెప్పినట్టు కాబూల్ రేడియో వార్తను ప్రసారం చేసిందని ఆకాశవాణి తెలిపింది.

భారత్ సహా పొరుగు దేశాలతో కాబూల్ సంబంధాలు మైత్రి, పరస్పర గౌరవం ప్రాతిపదికపై నెలకొన్నవని శ్రీ దావూద్ ఒక నిదేశి వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారని ఆరేడియో తెలియజేసింది.

తన దేశంలో నిరాక్రమణ సంధి కుదుర్చుకోవాలన్న ప్రతిపాదన ఏదీ పాకిస్తాన్ ప్రధాన మంత్రినుంచి తనకు అందలేదని కూడా శ్రీ దావూద్ చెప్పారు. అయితే ఎలాంటి షరతులు లేకుండా సంప్రతింపులద్వారా పాకిస్తాన్‌తో వివాదాలు పరిష్కరించుకోవాలని ఆఫ్ఘనిస్తాన్ అభిలషిస్తున్నదని ఆయన అన్నారు.

## లేఖలు

మంది పని చేయుటకు ఒక పరిశ్రమ లేదు. పేపరుమిల్లు, భద్రావలంలో స్థాపించుచున్నట్లు పేర ఖమ్మంమంత్రి గారు ప్రకటించి యున్నారు. కానీ అది సమంజసమునగాదు భద్రావలం పుణ్య క్షేత్రం. అది అభివృద్ధి చెంది యున్నది. యింకా చెందగలదు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి పరుచుట ప్రభుత్వబాధ్యత. కాబట్టి ఆట్టి పేపరు మిల్లు బూర్గంపహాడ్‌లో స్థాపించాలని కోరుతున్నాను. యిచ్చట పేపరు మిల్లుకు కావలసిన అన్ని హంగులు అంటే నీరు, స్థలము, వెదురు సమృద్ధిగా దొరుకును. ఇచ్చట పేపరు మిల్లు స్థాపించినట్లైతే కొంత నిరుద్యోగ సమస్య తీరును

శ్రీరాముల జోగారావు, బూర్గంపహాడ్, ఖమ్మం జిల్లా.

## ఇదినారీలోకం

కె. రామలక్ష్మి

### ఆధ్యాత్మికంగా గొప్పవాళ్లం!

'అన్న సేవరికం మాకా! భుజ లోపమేగాని అధ్యాత్మికంగా మేం చాలా గొప్పవాళ్ళం!' అంటూ వో జనపాలాయిస ఇద్దరు విదేశీయులలో లెక్చరిస్తున్నారు—మహాజబలిపురంలో. సుముద్రం గాలి, చక్కని భోజనం. టూరిజం వారి ధర్మమా అని తమిళనాటి భుజబలి గట్టిగా కంటస్తం చేశాడు. 'జస్ జస్' అంటూ విదేశీయులలో వో పెద్ద మనిషి చాలా సంతోషంగా తలూపుతున్నాడుగాని అయిన వక్కసేపట్ల వో పాతికేళ్ల అమ్మాయి స్వచ్ఛంగా ఠతిపేంది—పెద్దమనిషిని, "పేదరికం అన్నమాటలు, మా దేశాల్లో మటుకు దుర్భిక్షం లేదనుకోకండి. అక్కడా వుంది కాని యిక్కడిలాగా దాన్ని కప్పి పుచ్చి, ఏదో గొప్ప కీర్తికుంటాన్లం, మారాజులు ఎంతేసి పన్నులు కట్టించారో చూడండి—మా సిరిసంపదలు తరతరాలవి. కాస్తంగా నిజం వుందిలే అంటూ చెప్పి బయలు యీ సత్యగానం రాయడం భయపడ్తున్నా కేం మేము అన్నట్లుగా అరోపించారు!" అంది. కాస్త నవ్వొచ్చాగ్గాయకడా, 'పరిద్రం పనికి రాదు మా కుమ్మెలు ఇవి ఇలు తెలియదేమో!' అనుకూ పెద్దలోచ్చు. 'సరిగ్గా అదే యీ పెద్దలోచ్చు' అని కతనాడు సి కన్నుమి దగ్గరి తెంయకు చెప్పాడు? ఇదీగా యిది రావాలి, అది రావాలి అడగక్కర్లేదు పెద్ద మనుష్య మనుషులు పరిస్థితి గ్రహించకోట్టే వ్యక్తుల రాకపోకలు కారణాలు కూడా గ్రహిస్తారంకి!' అంది వా కిదంతా చాలా కుతూహలంగా వుంది 'మేం ఆధ్యాత్మికంగా అవున్నత్వం కలవారి మనేగా మీరంతా ఇక్కడికి వస్తుంటం? మా దేవ సారాలని గ్రహించాలని, మా సంస్కృ 'దాయపు ఘనతనుంచి నుంచికోవాలని మీరంతా ఆకర్షితులై—వస్తున్నారు కదా?' అన్నా 'ఏమేకాని నిన్న సేపట్లో చూశాం? మూడు వేల రూపాయలకి కొడుకుని కొదవపెట్టాట్ట వో పెద్ద మనిషి. మూడొందలకే ఒకతను యిచ్చాట్ట—దెట్టి పాకిరీకి. ఇదేనా మీ ఆధ్యాత్మిక అవున్నత్వం! ఆ పిల్లవాళ్లంతా తలో రూపాయి వేసి ఆదుకోలేక పోయా రెందుకు? సాటి మనిషిని ఆదుకోడం బోధించదా మీ సంస్కృదాయం. యింతకంటే అమానుషం ఎక్కడేనా వుంటుందా? నిజంగా చాలా ఆవేశం వచ్చిందా వనితకి. 'మీరు ఫ్రెంచా?'నవ్వుతూ అడిగా. నవ్వేసి 'ఏం ఆలా అడిగారు?' అంది 'నా కో ఫ్రెంచి మదర్ ప్రెసెసరుగారు వుండేది. ఆవిడగా రిలాగే ఎదుటి వ్యక్తే పూర్తిగా దేశ దురవస్థగాకి కారణం అన్నంత గట్టిగా అట్టేసేది! అన్నాను.

నిజం ఆలోచిస్తే—మనం నిన్నపడ వలసిన విషయాలే ఎక్కువ వున్నాయేమో అనిపిస్తుంది. నుంచి ఎంత చెప్పకపోయినా కంట్రీ అన్ ది రోడ్ స్ట్రిక్ అండ్ ది ప్యెగర్' అని ఎంత చెప్పినా నిసూత్రాశయం దగ్గరే ముంచేసే టాప్రిక్కాళ్ళు. ఒక్క అడుగు నడవ నియ్యకుండా లాగే ముష్టివాళ్లు—దారి పొడుగునా మన అనాగరికతకే ప్రత్యక్ష నిదర్శనాలుగా అవరిశుద్ధ వాతావరణం—యివన్నీ చూడకుండా విదేశీయులు పోవాలంటే వాళ్లకి గుర్రాలకి కట్టినట్టు గంతలు కట్టాలి లేదా రప్పా, చైనాల్లోలాగా వాళ్లు యధేచ్ఛగా దేశ సంచారం చెయ్యకుండా ప్రభుత్వం చూపదబ్బుతున్నదే చూపారి. ఏమంటారు?!

—కె. రామలక్ష్మి.

## బాలకాండం

యామిలాల పద్మనాభస్వామి

### 10వ సర్గ

కస్త్వం కిం వర్తసే బ్రహ్మన్!
బ్రాతు మిచ్ఛామహేదాదరం
కిమర్థం విజనే ఘోరే
వాసో చరసి శంస! నః 12

మహాత్మా! మీ జాతి ఏది? తండ్రి యెవరు? నరవాసములేని యీ భయంకర రణ్యములో ఒంటరిగా ఎందుకు తిరుగుతున్నావు? ఏమిటి నీ కథ? నీవాలని కుతూహలంతో ఉన్నాము. దయచేసి చెప్పవలసింది'— అని

అర్థస్త్వ రూపాస్త్వేన
కామ్య రూపవపా స్త్రియః
హార్తార్త్వ్య మతిర్జాతా
ఆఖ్యాతుం పితరంవద్వకమ్. 13

ఆ అడవిలో అనాటివరకూ ఎన్నడూ అలాటి కమనీయ రూపురేఖలగల వలని అని చూసి ఎరగదు పానం! చెప్పలేని స్నేహభావముతో ఋష్యశృంగునకు నమస్సు కదిలింది. తండ్రిని గురించి, తమనుగురించి చెప్పాలని బుద్ధి పుట్టింది.

పితా విభాణ్డ కోస్మాకం
తపస్వీహం సుత అపురః
ఋష్యశృంగ ఇతిఖ్యాతం
నామకర్మకృదేవ మే 14

ఆరా చెప్పాడు: మా నాయన పేరు విభాండుకుడు. సాక్షాత్తూ మేము అయిన పేరు ఋసి. ఈ ప్రాంతమంతటా నన్ను ఋష్యశృంగుడని పిలుస్తారు. తమన్ను నా పని (అవురసుడు: స్వయంగా కొడుకుగిత్తుగల పెంచుకొన్న కొడుకు. తాను దత్తపుత్రుడు కానని అతని అభిప్రాయం. తమస్వస్తస్త ఇంకేమో తెలియదని భావం.)

[సశేషం]

## ఆధ్యాత్మికం

24-12-1974 మంగళవారం

శక సం. 1896 పుష్య మాసం 3

★ మేషం:— మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

★ వృషభం:— అన్ని వ్యవహారాల్లోను చికాకులు ధీర్ఘపడతాయి. సాహసిక వ్యవహారాల్లో నిస్పృహ రాగలదు.

★ మిథునం:— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

★ కర్కాటకం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

★ సింహం:— వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు.

★ కన్య:— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ తుల:— ప్రమోదకరం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ వృశ్చికం:— మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

★ ధనుస్సు:—ప్రయాణాలు ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది.

★ మకరం:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు

★ కుంభం — వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి

★ మీనం — రావలసిన డబ్బు అందుతుంది ప్రయాణాలు ఫలిస్తాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది

—మహేష్

## సంక్షిప్త వార్తలు

### ఆకివీడు

ఈ ఎల్బనంలో స్థాపించబడిన శ్రీ కనుమేశ్వరి కళాక్షేత్రంకు శాసన మండలిసభ్యులు శ్రీ కమ్మిలి లక్ష్మీరావు ప్రారంభోత్సవంచేశారు శాసన సభ్యురాలు శ్రీమతి కమ్మిలి సుంగతాయారమ్మి జాతీయ జండాను ఎగురవేశారు ఆ సందర్భమున ఏర్పాటు చేసిన సభకు ఎం. ఎల్. సి శ్రీ యర్రానారాయణస్వామిఅధ్యక్షత వహించారు. మాజీ శాసనసభ్యులు స్వర్గీయ శ్రీ కనుమేశ్వరరావు పేర కళాక్షేత్రం స్థాపించబడటం చాలా ఆనందదాయకమని సభా ప్రారంభకులు శ్రీ పులవర్తి వెంకట సుబ్బారావు తమ ఉపన్యాసంలో తెలిపారు. శ్రీయుతులు కె. గజపతిరావు, ఎం. శేషగిరిరావు, కె. కనకరత్నం పి. నరసింహారెడ్డి మొదలగువారు సంస్థ ప్రాధాన్యత గురించి ఉపన్యసించారు.

కళాక్షేత్రం సభ్యులు జాతీయ విప్లవ వీరుని చరిత్ర ఢిల్లీ కోటనాటకం పునరుద్ధరించబడి త్వరలో ఆకివీడులో కళాక్షేత్రంఆధ్వర్యంలో ఢిల్లీకోట నాటకం ప్రదర్శించుటకు ఏకగ్రీవంగా నిర్ణయించిరి. కళాక్షేత్రం పురోభివృద్ధికి పాతాళమెరక సర్పంచ్ శ్రీ కనుమూరు సూర్యనారాయణరాజు 500రూపాయలు శ్రీ కనుమూరు వెంకటసుబ్బరాజు 116 రూపాయిలు శ్రీ సంకు పుండరీకాక్షయ్య 58 రూపాయిలు బందుల వల్లయ్యగారు 58రూపాయలు శ్రీ హనుమంతరావు 58 రూపాయిలు నగదు సొమ్ము బహుమతిగా యిచ్చారు. శ్రీ పాపోలు వెంకట్రాజు వందన సమర్పణచేశారు.

### లాం

గంగా, ఉమా సహిత శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవాలయంలో కార్తీక మాసశివరాత్రి పర్వ దినాన లోకక్షేమార్థం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లక్షబిల్వార్చన, అమ్మవారికి కుంకుమార్చనలు, సహస్ర దీపారాధనలు వైభవంగా జరిగినవి. 15మంది ఋత్విక్కులు పాల్గొన్నారు. శ్రీ దూబగుంట విశ్వేశ్వరరావు ఆయ్యవార్లుగారి పర్యవేక్షణ క్రింద జరిగిన శ్రీ మల్లికార్జున స్వామివారి ఆలయంలో దూబగుంట శ్రీశైలం అయ్యవార్లుగారి పర్యవేక్షణ క్రింద సైకార్యక్రమాలన్నీ జరిగినవి.

### ఏలూరు

భగవాన్ మహావీర్ 25వ శతవార్షిక నిర్వాణోత్సవ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను ఆయన బోధనలను చిత్రీకరించిన పటాలతో ఇక్కడ పెద్ద పూరేగింపు జరిగింది. అంతకు ముందు డి. సి. ఆర్. జి. శ్రీ రాఘవ సూర్యనారాయణ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ప్రస్తుత ప్రపంచ సమస్యల పరిష్కార

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి !



వేలముద్వారా అమ్మకము

జడిణమధ్య రైల్వేకు సంబంధించిన డిడ్డి గిర్డర్లు, విమిస్లు, విషిన్ విడి భాగములను పెద్ద మొత్తములో తేది 6 వ నవరి 1975 ఉ॥ 10 గంటలకు మిరాజ్ వద్దను మరియు రైలువట్టాలు, రోలింగ్ ఇండస్ట్రియల్ వెల్డింగ్ స్క్రేప్, పెద్ద మొత్తములో పనికిరాని వేగన్లు, లోకోలు, బాయిలర్లను తేది 7& 8 జనవరి 1975 ఉ॥ 10 గంటలకు హుబ్లీవద్ద వేలంలో అమ్మబడును. వివరాలకు సంప్రదించండి:

ఎం. హెచ్. షా & కంపెనీ

C/o బీనా స్టోర్స్, హలాలీ రోడ్, తర్నాకా, సికింద్రాబాద్—17.



హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్

విశాఖపట్నం-5 (ఆంధ్రప్రదేశ్)

(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

కేటరింగ్ కంట్రాక్టర్లు కావలెను

షిప్‌యార్డు ఆవరణములో (ప్రతిదినము మధ్యాహ్నం 12 గంటలకు దాదాపుగా 1300 ఉద్యోగులకు మధ్యాహ్నపు భోజనము (భారత విధానమునుసరించి) సప్లయి చేయుటకై కేటరింగ్ కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఇందుకై ఉచితముగా షిప్‌యార్డు ఈ క్రింది వసతులు కలిగించును.

(1) : దప్రా దాదాపుగా 1000 మందికి వడ్డన కలిగించగల పూర్తి హాంగులు గల భోజనము హాలు. (2) వంటగది పాత్ర సామానులతో మరియు పూర్తి హాంగులు గల అధునిక వంట గది (3) ఉచితముగా విద్యుత్ సీటీ, వంట గ్యాస్ మరియు నీరు. (4) భోజనపు ప్లేట్లు, కప్పులు, టంబ్లర్లు వగైరా,

ఈ కాంట్రాక్టు కాలపరిమితి తేదీ 4 -3 -1975 నుండి ఒక యేడాది వరకు, మేనేజిమెంటువారి యిచ్ఛానుసారము అటుపైన రిమ్యూలుచేయబడగల విధము వకు లోబడి, యేర్పాటు చేయబడును.

ఆసక్తి గలవారు (వాత మూలకముగా చీఫ్ పర్సనల్ ఆఫీసరు అండ్ నాటికల్ అడ్వయిజర్, వారికి టెండరు ఫారముల కొరకు తేదీ 30 -12 -1974 లోగా ధరఖాస్తు చేయవలెను ఇందుకై రు. 10 (తిరుగు జవరాని) మొత్తమును రాజముగా చెల్లించవలెను లేదా గాంధూస్థాన్ షిప్‌యార్డువారికి చెల్లించబడునట్లు క్రాస్డ్ పోస్టల్ ఆర్డరుద్వారా గాని లేక మనియార్డరుద్వారా గాని నరరు సొమ్ము చెల్లించవలెను.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం—వేలము నోటీసు

కర్నూలు జిల్లా ఆత్మకూరు ఫారెస్టు డివిజన్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే నిర్వహింపబడు కుప్ప కర మరియు వంట చెరకు డిపోలో (ప్రభుత్వమువారిచే నరకబడి స్టాకులు పెట్టబడి యున్న కలప వంట చెరకులను ఈ క్రింద కనబరచిన డిపోలలో బహిరంగముగా వేలం వేయబడును.

| వేలము తేది | డిపో పేరు | నరకుల వివరములు | |
|---|---|---|---|
| | | కలప | వంట చెరకులు |
| 28 12 44 ఉ. 11 00 గం | వెచ్చలూరు | — | 500 ఘ.మీ. |
| 28 12 74 మ 2 00 గం | రోళ్ళపెంట | | 700 ఘ.మీ |
| 30.12 74 ఉ. 11 00 గం | జైర్మూటి | 200 000 ఘ.మీ. 3000 పి. | 1000 ఘ.మీ+ (వేరు యిరవములు) |
| 1 1 75 ఉ. 11 00 గం | ఆత్మకూరు | 50 000 ఘ.మీ | 600 000 ఘ.మీ. |

(సం) ఎన్. రామకృష్ణరావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఆత్మకూరు

DIPR & T 857/74



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కర్నూలు మెడికల్, కర్నూలు

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

కర్నూలు మెడికల్ కాలేజి కర్నూలునందు మరియు ఎస్. వి. మెడికల్ కాలేజి తిరుపతి యందు ఫామిలీ హెల్త్ కోర్సునందు డిప్లొమా మరియు సర్టిఫికేటు కోర్సుల యందు ప్రవేశములకు 1974—75 నుండి మెడల్ ప్రారంభమగును.

ఫామిలీ హెల్త్ (డి. ఎస్. హెచ్.) నందు డిప్లమా కోర్సునందు ప్రవేశములు పొందుటకై మెడికల్ గ్రాడ్యుయేట్స్ నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. (డి. ఎస్. హెచ్.) కోర్సులయందు ప్రవేశమునకు పథకములు:—

(ఎ) అభ్యర్థులు ఎంబిబిఎస్ డిగ్రీ పొంది యుండవలెను. లేక యా యూనివర్శిటీచే గుర్తింపబడిన పై డిగ్రీకి సమానమైన పరీక్ష పాస్ యుండవలెను.

(బి) ఆబ్స్టెట్రిక్ పనులు గైనాకాలజీ లేక చైల్డ్ హెల్త్, లేక పబ్లిక్ హెల్త్ లేక సర్జరీ & క్లినికల్ మెడిసిన్ డిపార్టుమెంటులయందు సీనియర్ హౌస్ సర్జన్‌గాను, లేక సీనియర్ అసిస్టెంటు సర్జన్‌గాను, లేక యూనియర్, లేక అసిస్టెంటు ప్రొఫెసర్‌గాను ఒక సం. పనిచేసి యుండవలెను.

కోర్సుయొక్క కాలపరిమితి — సంవత్సరము నెలలు

సీట్లయొక్క సంఖ్య : కర్నూలు మెడికల్ కాలేజి 3
ఎస్. వి. మెడికల్ కాలేజి 3

అభ్యర్థులు తమ స్వంత ఖర్చు మీద రిజిస్టరు చేసుకొనియుండు నట్లు లేక కర్నూలునందుగాని ఒకసారి శిక్షణ తర్వాత పొందవలెను.

2. ఫామిలీ హెల్త్ నందు డిప్లమా కోర్సు: —

ప్రవేశములకు అర్హతలు ఎస్. ఎస్. సి. లేక సెకండరీ లేక సమానమైన పై దానికి సమానమైన పరీక్ష పాస్ యుండవలెను.

సర్వీసునందున్న నర్సులు, హెల్త్ ఇన్స్పెక్టర్లు, హెల్త్ విజిటర్లు, మిడ్‌వైఫ్, ఆక్సిలరీ నర్సు, మిడ్‌వైఫులు, హెల్త్ విజిటర్లు మొదలగువారు కూడా దరఖాస్తు చేయవచ్చును.

కోర్సుయొక్క కాలపరిమితి — మూడు నెలలు

నిర్ణీత ఫారములు రూ. 1 లు ఎం.ఆ. ద్వారాగాని లేక కాలేజి కౌంటరు మీద లోపలగా గాని పెట్టింపి, అభ్యర్థులతో పాటు జతంత అప్లయు గల 23 సెం.మీ. × 10 సెం.మీ. పరిమాణముగల కవరుపై 50 పైసల స్టాంపు అంటించి ప్రిన్సిపాలు కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు వారికి పంపించవలెను. పెద్దలు, పోస్టులు ఆర్డర్లు అంగీకరింపబడవు.

దరఖాస్తు ఫారములు యిచ్చుటకు ఆఖరు తేదీ; 31 -12 -74

పూర్తిచేయబడిన దరఖాస్తు ఫారములు అందుకొనుటకు ఆఖరు తేదీ 10-1-1975

సర్టిఫికేటు కోర్సు:— నెలకు రూ. 100 చెల్లింపబడును.

సర్వీసునందు గల అభ్యర్థులు కోర్సునందు నేరగలరు అభ్యర్థి యెడల వారి దరఖాస్తులను వారికి సంబంధించిన సర్టిఫికేటింగ్ ఆఫీసర్ల ద్వారా పంపించి ముందుగా సంప్రదించవలెను. పైన్నవన్నటికివారు పూర్తి వివరములను అసిస్టెంట్ రిజిస్ట్రార్ కాలేజి ప్రిన్సిపాలు కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు వారికి ఒక రూపాయి అదనపు రుసుముగా అప్లయు చేయవలెను సంప్రదించవలెను

సీట్లసంఖ్య:— కర్నూలు మెడికల్ కాలేజి 5
ఎస్. వి. మెడికల్ కాలేజి—తిరుపతి. 5

ప్రిన్సిపాల్,
కర్నూలు మెడికల్ కాలేజి, కర్నూలు.

DIPR & T 858/74



ప్రకటన

నా క్లయింటు సుంకు లక్ష్మీనరసింహంగారి కుమారుడు సత్యనారాయణ అయిన అన్న లేటు సుంకు సూర్యనారాయణగార్ల జాయింటుకుటుంబముకుఒంగోలువారాగుంపువారిలక్ష్మీపురం, అమ్మనబ్రోలుగ్రామంలలో భూములు, ఇండ్లు ఉన్నవి. మా క్లయింటు తనకు హక్కుగలనిభాగమాస్తి సంపాదినినిమిత్తం ఒంగోలు సబుజడ్జిగారి కోర్టులోos 109/74నందాదాపెయగానిల్వలో ఉన్నది. మా క్లయింటులన్న కుమారులు మా క్లయింటును నిష్ప్రయోజకుడుద్దేశ్యంతో లాలా దీగానవాధీనములు, బాకీలు నష్టిస్తుంటిన మొ. ప్రయత్నములోవున్నట్లు తెలియుచున్నది. అట్టి చర్యలు మా క్లయింటుహక్కునకు భంగకరమైనవని ఇందుమూలంగా తెలియజేయదమైనది. ఎన్. శ్రీనివాసరావు, అడ్వొకేటు, ఒంగోలు,


## జె. పి. ఉద్యమం నిలువరింపు : సి. పి. ఐ. ప్రకటన

సాట్లూ, డిసెంబరు 23 : జీపీరుత్తు జయప్రకాశ్ ఉద్యమాన్ని నిలువరించినప్పటికీ అది పూర్తిగా నోడింపబడలేదని ప్రజలలో అంతర్లీనమై ఉన్నంతకాలం, అభివృద్ధి నిరోధక శక్తులు దాన్ని వినియోగించుకుంటాయని సి॥ పి. ఐ. బీపీరు రాష్ట్ర సమితి అభిప్రాయపడింది.

రాష్ట్ర సమితి రాజకీయ నివేదికను జనవరి 7వ తేదీన జరిగే పార్టీ రాష్ట్ర మహాసభకు సమర్పిస్తారు.

అభ్యుదయకరమైన సంస్కరణలు తీసుకురాకుండా, ప్రస్తుత దివాలాకోరు పెట్టుబడిదారీ వంధా కొనసాగితే ప్రజలలో ఉన్న అసంతృప్తిని తొలగించడం ఎవరి సాధ్యం కాదని సి. పి. ఐ. చొరవ ఫలితంగా జయప్రకాశ్ ఉద్యమాన్ని నిలువరించగలిగామని, అయితే సాంఘిక, ఆర్థిక సంస్కరణలను సి. పి. ఐ. ఒక్కటే తీసుకురాలేదని ఈ నివేదికలో పేర్కొనబడింది.

—:o:—

## శ్రీ రఘురామయ్య

న్యూ ఢిల్లీ, డిసెంబరు 23: కేంద్ర గృహ నిర్మాణ, పార్లమెంటరీ శాఖల మంత్రి శ్రీ కె. రఘురామయ్య, వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ విద్యానాథ్ ప్రతాప్‌సింగ్ డిసెంబరు 26 ఉదయం హైదరాబాద్ వెడతారు. అక్కడనుంచి గుంటూరు వెళ్లి డిసెంబర్ 27న ఆంధ్రప్రదేశ్ ప్రతి రైతుల మహాసభలో పాల్గొంటారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టరు వి. ఎం. సాప్రూ కూడా డిసెంబర్ 26 న గుంటూరు చేరుకొంటారు.

# యధాతథవాదుల ప్రతిఘటన: కార్మికులకు కేంద్రమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 23 : పార్లమెంటరీ వివాదాలను సృష్టించడంద్వారాను, ప్రజాస్వామ్య సద్గుణాలను వ్యతిరేకించడం ద్వారాను దేశంలో ఫాసిజంను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్న యధాతథవాదులను ఎదుర్కొనడానికి సన్నద్ధం కావాలని కార్మిక సంఘాలకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల కార్మికుల నిజమైన జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో శ్రీ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సామాజిక మార్పునయినా వ్యతిరేకించడానికి ఆర్థిక వికేంద్రీకరణ రాజకీయశక్తిగా మారాలదన్నారు. కార్మికసంఘాలు ఆర్థిక కోర్కెలపై కేంద్రీకరించడానికి మారుగా శక్తివంతమైనకార్మికోద్యమాన్ని నిర్మించే శక్తిని సమాజంలో కలుగచేయ్యడానికి పూనుకోవాలని కోరారు. దుర్భరదారిద్ర్యం అనుభవించేవారు జనాభాలోనలభై శాతం మంది ఉన్నారనీ, వీరందరినీ కార్మిక సంఘాలు తమ పరిధిలోనికి తీసుకోవాలనీ లేక పోతే సంఘటితంకాని ఈ కార్మిక శక్తికి కార్మిక సంఘాలతో సంబంధంలేకుండా పోయి, క్రామిక తరగతి విరోధులచేతులలో పడిపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

ద్రవ్యోల్బణానికికారణం ఒక్క ఆర్థిక విషయాలే కాదనీ, సాంఘిక, రాజకీయాది విషయాలు కూడా ఇందుకు కారణాలేనని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు. సాంఘిక సమస్యలు పరిష్కరించ కానంతవరకు ద్రవ్యోల్బణాన్ని పరిష్కరించడం సాధ్యం కాదన్నారు.

స్వతంత్ర జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో పెట్రోలియం, రసాయనిక పరిశ్రమల వంటి ప్రధాన రంగాలలోని కార్మికులు చారిత్రాత్మక పాత్రను నిర్వహించవలసి ఉన్నదన్నారు

## అరబ్ దేశ నాయకుల చర్చలు

కైరో, డిసెంబరు 23 : జనవరి 1 నుండి నాలుగురోజులపాటు చర్చలు జరుపుటానికై పాలస్తీనా విమోచన సంస్థకు, ఈజిప్టు, జోర్డాన్, సిరియాలకు అరబ్‌లీగు ప్రధానకార్యదర్శి శ్రీ లియాద్ అధికారికంగా ఆహ్వానాలు పంపారు.

ఆయా దేశాల విదేశాంగ మంత్రులకు ఆహ్వానాలు వెళ్లినట్లు చర్చలు అరబ్‌లీగు ప్రధాన కార్యాలయంలో జరుగనున్నట్లు అధికారయుత పత్రికా ఆలీ అహ్రం నేడు వెల్లడించింది.

ఆయా దేశాల రాజకీయ, ఆర్థిక సైనిక కృషిని సమన్వయ పర్చటం కోసరం యీ చర్చలు జరుగుతాయి.

## లోక్‌సభకు హఠాత్తుగా ఎన్నికలు జరగవు : మొరార్జీ భావం

చండీగఢ్, డిసెంబర్ 23 : రైతులు కుంభకోణంపై చెలరేగినదుమారాన్ని అణచివేయటానికై ప్రధాని లోక్‌సభను హఠాత్తుఎన్నికలు జరిపించగలరని తాను విశ్వసించటంలేదని సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ మొరార్జీ దేశాయ్ న్ని విలేకరులసమావేశంలో అన్నారు.

లోక్‌సభకు హఠాత్తుగా ఎన్నికలు జరిపించాలని కాంగ్రెసు నిర్ణయిస్తే ఆ పార్టీ తమ గొయ్యిని తాను త్రవ్వుకున్నట్లే నాగలదని ఆయన వ్యాఖ్యానించారు.

రాజ్యాంగం ప్రకారం నియోజక వర్గాలు గుర్తింపు జరగనిదే లోక్ సభను రద్దు చేయటానికి వీలులేదనీ, నియోజక వర్గాల గుర్తింపు వచ్చే జూన్ చివరకు గాని పూర్తి కాదనీ, ఆ తరువాత బడ్జెటు ఆమోదం (పక్ష ఉన్నదని శ్రీ దేశాయ్ వివరించారు.

సి. బి. ఐ. నివేదికపై పార్లమెంటరీ సంఘం పరిశీలన విజ్ఞప్తిని ప్రభుత్వం తోసి వేసినంతమాత్రాన ప్రతిపక్షాలు మిన్నకుండబోవని శ్రీ దేశాయ్ ప్రకటించారు.

# రాష్ట్రాలకు భూమి వినియోగ సంస్థల ఏర్పాటు: ముఖ్యమంత్రులకు కేంద్రమంత్రి లేఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 23:రాష్ట్రాలలో భూమిని భూపారన్ని మదింపు చేసి వీటిని అత్యధిక ప్రయోజనకరిగా వుపయోగపడేట్లు చేయడానికి, వీటిని ఏ మాత్రం నిష్ప్రయోజనకరిగా వుంచకుండా చేయడానికి ప్రతి రాష్ట్రంలోనూ వెంటనే భూమి వినియోగ సంస్థలను నెలకొల్పాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అత్యవసర లేఖను వ్రాశారు.

కేంద్ర స్థాయిలో భూమి వినియోగ మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పత్రికలద్వారా తెలియజేశారు. ఈ మండలికి కేంద్రమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు పై లేఖను వ్రాశారు.

కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు యిక ఎంతమాత్రం జాగు చేయకుండా భూమి, భూసార వినియోగం అంశాలను అతి జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకొనాలని ప్రధాని గట్టిగా భావిస్తున్నారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ లేఖలో తెలియజేశారు.

రాష్ట్రాలలో 25 సంవత్సరాల భూమి గరిష్ఠ వినియోగ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేయాలని కూడా కేంద్ర వ్యవసాయమంత్రి తమలేఖలోకోరారు.

కేంద్ర భూమి వినియోగ మండలికి కేంద్ర వ్యవసాయ మంత్రి అధ్యక్షులుగా వుండి, పూర్తి కాలాన్ని వినియోగించే ఒక ఉపాధ్యక్షుడు, మరో ముగ్గురు సభ్యులు వుంటారని, అలాగే రాష్ట్రాల సంస్థలకు ముఖ్యమంత్రులు అధ్యక్షులుగా వుండి, ప్రభుత్వ కార్యదర్శి హోదా గల సభ్యుడు యీ సంస్థ కార్యదర్శిగా పని చేస్తుండాలని యీ సంస్థలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ, నీటిపారుదల, ప్రణాళిక, అటవీ, రెవిన్యూ, ఆర్థిక, పంచాయితీరాజ్, పట్టణాభివృద్ధి శాఖల కార్యదర్శులు సభ్యులుగా వుండాలని శ్రీ రావ్ తమ లేఖలో విశదీకరించారు.

## బీహార్ ఉద్యమం : సుందరయ్య వివరణ

విజయవాడ, డిసెంబర్ 23 : చౌకధరల కోసం, పౌర స్వేచ్ఛల పునరుద్ధరణకోసం, ఉపాధి కోసం పోరాడాలన్న ప్రజల కృత నిశ్చయం బీహార్‌లోని "ప్రజా వెల్లువ" మూలంగా బహిర్గతమయినదని మార్క్సిస్టు కమ్యునిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నిన్నటికిక్కడ పార్టీ రాష్ట్రశాఖ సమావేశంలో పేర్కొన్నారు.

బీహార్‌లో ప్రజల కోర్కెలను, ప్రజా ఉద్యమాన్ని తమ పార్టీ పూర్తిగా బలపరచనప్పటికీ శ్రీ జయప్రకాశ్‌నారాయణ అధ్యక్షుడుగా ఉన్న జన సంఘర్ష సమితిలోగాని, జాతీయ సమన్వయ సంఘంలోగాని తాము చేరబోమని, జనసంఘం, బి. ఎల్. డి., సంస్థ కాంగ్రెస్ వంటి అభివృద్ధి నిరోధక శక్తులు వాటిలో చేరి చురుకుగా పని చేయడమే ఇందుకు కారణమని ఆయన చెప్పారు. ఎన్నికలను స్వేచ్ఛగా, సక్రమంగా జరిపించడం కోసం శ్రీ జయప్రకాశ్‌నారాయన్ నిర్వహించేఉద్యమాలతోకలిసి పనిచేయగలమనిఆయనఅన్నారు. అయితే ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులను జనసంఘర్ష సమితి ఎంపిక చేయాలన్న శ్రీ జయప్రకాశ్ నారాయన్ సిద్ధాంతాన్ని తాము ఆమోదించజాలమన్నారు. మితవాద కమ్యూనిస్టుల విధానాలను ఆయన విమర్శించారు.

పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ ఎం.బసవపున్నయ్య కూడా మాట్లాడారు. శ్రీ ఎంపాను మంతరావు వివేదిక సమర్పించారు.

## ఆర్థిక వ్యవస్థలో అసమానత్వాలు : భారత వాణిజ్య సమాఖ్య హెచ్చరిక

న్యూఢిల్లీ, డిశంబరు 23 : ఆర్థిక వ్యవస్థలోని అసమానత్వాలను తొలగించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలను తీసుకొనకపోతే, ఆర్థికమాంద్యంతప్పదని భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్యకు సంబంధించిన ఆర్థిక విషయాల అధ్యయన బృందం హెచ్చరించింది. ఇందుకు ఉత్పత్తి పెంపుదలకు, ఉత్పత్తి వినియోగంకాని ధనాన్ని నిరోధించడానికి చర్యలు తీసుకోవాలనికోరి ంది.

కంట్రోళ్ళకు బదులు రెండు రకాల ధరల పద్ధతిని వదేశపెట్టాలనీ, ఇటీవలి ఆర్థిక నెమ్మల ద్వారా నిర్బంధించిన సొమ్మును పెట్టుబడులుగా పెట్టాలనీ, సమ్మెలు, లాకౌట్‌లన్నీ కనీసం ఐదేళ్ళపాటు మారటోరియం ప్రకటించాలనీ ఈ బృందం సూచించింది.

పరవతి విధానాన్ని సడలించాలనీ, ప్రభుత్వ లభివృద్ధి ఖర్చును పునరుద్ధరించాలనీ, పోత్సాహాలనిచ్చి పొదుపును అధికం చేయాలనీ, ఎగుమతులు—దిగుమతుల బ్యాంకును వెంటనే కొత్తాలనీ ఈ బృందం సిఫార్సు చేసింది.

## సోషలిస్టు పార్టీ ఎన్నికల వ్యూహం

కోలికోడ్, డిశంబర్ 23 : డిశంబర్ 29 న ఇక్కడ ప్రారంభం కానున్న సోషలిస్ట్ పార్టీ నాలుగు రోజుల జాతీయ మహాసభ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అవలంబించే వ్యూహాన్ని స్థూలంగా రూపొందించగలదని భావించబడుతున్నది.

1971 ఎన్నికలో ఓటమి పొందిన తర్వాత, ఇతర పార్టీలతో పాత్తు కుదుర్చుకునే రాజకీయాలను బాహాటంగా ఖండించిన సోషలిస్టు పార్టీ నాయకత్వం యిప్పుడు ప్రతిపక్షాలు సమైక్యం కాగలిగితే జాతీయ, రాష్ట్రస్థాయిలో కాంగ్రెసును గట్టిగా ప్రతిఘటించగలమన్న అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తున్నది.

సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ స్థూలమైన ఆదేశాలు మాత్రమే ఇవ్వగలదని జాతీయ కార్యవర్గం నిదరాలు రూపొందించగలదని పార్టీ ప్రతినిధి చెప్పారు. ఆకస్మిక ఎన్నికలుజరిగే అవకాశం దృష్ట్యా, తమ ఎన్నికల యంత్రాంగాన్ని పటిష్టం చేయవలసిందిగా పార్టీ రాష్ట్రశాఖలకు ఆదేశాలు కూడా యివ్వడం జరుగుతుంది.

సోషలిస్టు పార్టీ ఎన్నికల వ్యూహం,1971 ఎన్నికలలో వలెనే, కాంగ్రెస్ వ్యతిరేక దోరణిపై ఆధారపడి వుంటుందని పార్టీ ప్రతినిధి చెప్పారు. బృహత్తర కూటమి పునరుద్ధరణ కాని, అన్ని ప్రతిపక్షాలతో ఎన్నికల అవగాహన కుదుర్చుకొనడం గాని జరుగ వచ్చునని ఇది సూచిస్తున్నది.

## భీమవరంలో విద్యార్థుల సమ్మె

భీమవరం, డిసెంబరు 23 : బి. ఎస్. సి. రెండవ సంవత్సరం పరీక్షలనుండి ఫిజికల్ కెమిస్ట్రీని తొలగించాలని, కెమిస్ట్రీ పరీక్ష పత్రంలో ఎంపిక ప్రశ్నల సంఖ్యను పెంచాలని, ఆర్గానిక్, యినార్గానిక్‌లకు వేర్వేరు పరీక్ష పత్రాలుండాలనికోరుతూస్థానిక డి.ఎన్.ఆర్. కళాశాలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు నిరవధిక సమ్మె జరుపుతున్నారు. (స్వ.వి.)

# రవాణా సౌకర్యాలఅభివృద్ధికి దీర్ఘకాలిక విధానం: మంత్రి త్రిపాఠీ సూచన

న్యూఢిల్లీ, డిశంబరు 23 : భవిష్యత్తులో రవాణా అవసరాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని, దీర్ఘకాలిక రవాణావిధానం రూపొందించుకొనవలసిన ఆవశ్యకత కలదని నౌకా వాణిజ్యం, రవాణా శాఖామంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడిక్కడ చెప్పారు.

ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థల సంఘం రెండు రోజుల మహాసభకు మంత్రి ప్రారంభోత్సవం చేస్తూ ఇంధన సంక్షోభంవల్ల ఏర్పడిన సమస్యలను గురించి కూడా ప్రస్తావించారు. ఇంధనం పొదుపు చేయడానికి వీలుగా ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని ఆయన రవాణా సంస్థలను కోరారు.

ఈనాటి అవసరాలకు అనుగుణంగా మోటారు వాహనాల చట్టానికి సమగ్రమైన సవరణ తీసుకువచ్చే ప్రతిపాదనలను తన మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని శ్రీ త్రిపాఠీ సూచించారు.

రోడ్డు రవాణా సంస్థల చట్టం సవరించనలసిన ఆవశ్యకత కూడా తన మంత్రిత్వశాఖ దృష్టికి తేబడిందని, ఇది కూడా త్వరితగతిని పరిశీలింపడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఇటీవల కాలంలో వాహనాల విడిభాగాలు కొన్నింటికి కొరత ఏర్పడడాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఈ విడిభాగాలు ఉత్పత్తిచేసేవారు, వాటిని రవాణా సంస్థలకు సమానంగా పంపిణీ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఉత్పత్తి దారులకు ముడి సరుకు లభ్యమయేట్టు చేయడంలో సహాయ పడడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు

## కాకినాడ వార్తలు

కాకినాడ, డిశంబరు 15 : కొత్తరేవు ప్రాంతంలో కొత్తగా కట్టిన వార్ఫ్‌వాల్‌కు రేవుల శాఖామంత్రి శ్రీ డి. మునుస్వామి ప్రారంభోత్సవం చేశారు. ఈ గోడ మారు మీటర్ల పొడవు ఉంది. నాలుగులక్షలు ఖర్చు అయింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. రామసంజీవరావు ప్రసంగించారు.

మంత్రి రేవును సందర్శించారు. రేవు అధికారి శ్రీ ఎం. సత్యానందం వెంట ఉన్నారు.

కాకినాడలోని బంగారువారి సత్రంలో మోటారు లారీ పనివారి సంఘ సమావేశం జరిగింది. శ్రీ కాతా జనార్దనరావు అధ్యక్షత వహించారు. పనివారికోసం సహకార దుకాణం ఏర్పాటు చేయాలన్నారు. (డయివరు జీతం రు. 200 గాను, క్లీనరు జీతం రు. 120 గాను ఉండాలని కోరారు.

శ్రీ కాతా జనార్దనరావు అధ్యక్షులు, శ్రీ జీస్ అప్పారావు, శ్రీ జి. కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ రజని సూకరాజు ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. శేషయ్య సంయుక్త కార్యదర్శి, శ్రీ ఎస్. పి. సూకరాజు ఆర్గనైజింగ్ కార్యదర్శి, శ్రీ కె. వి. సూర్యారావు కోశాధికారిగా కొత్త కార్యవర్గం ఎన్నికయింది.

* * *

ఉచిత న్యాయ సలహా సహాయం సమకూర్చడానికి ఉద్దేశించిన నిధిని జిల్లా కలెక్టరు లేదా బిల్లా జడ్జి అధ్యక్షులుగాగల సంఘం అధికారంలో ఉంచాలని కాకినాడ న్యాయవాదులు ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో కోరారు. భూకమతాల పరిమితి చట్టం వివాదాల పరిష్కారానికి ఏర్పాటుచేసే ట్రిబ్యునల్స్‌లో న్యాయవాదులను కూడా నియమించాలని వీరు కోరారు.

* * *

కాకినాడ రేవు అభివృద్ధికి రు. 30 లక్షలు నిధులు చేయించడానికి కృషిచేస్తానని మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి శ్రీ గాదం వెంకటరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెప్పారు.

నౌకా వాణిజ్యంవారి తరపున శ్రీ నాగభూషణం వినతి పత్రం సమర్పించారు. శ్రీ కె. వి. సుబ్బయ్య, శ్రీ పి. వి. ఎస్. పాత్రుడు పాల్గొంగారు.

శ్రీమతి గాదం సమరాదేవి, శ్రీ సత్యనారాయణ ఎం. ఎస్. వి. ప్రభృతులు సమావేశానికి హాజరయారు. శ్రీ పాల్. సేతారామాంజనేయులు సమర్పణ చేశారు.

* * *

పడవలకు చెల్లించవలసిన సొమ్ము ఆరు సంవత్సరాల కాలపరిమితిని 12 సంవత్సరాలకు పొడిగించాలని కోరుతూ శ్రీ మల్లాడి సత్యానారాయణ మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామికి ఒక విజ్ఞప్తిపత్రం సమర్పించారు. మెకనైజుడు నావలకు నైలాన్ నూలు ఇవ్వాలన్నారు. రాజమండ్రి మత్స్య పారిశ్రామికులకు నివేశన స్థలాలు ఇవ్వాలని, గుండేపూడిలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు కావాలని కోరారు.

## రమేశ్‌చంద్రకు నోబిల్ బహుమతి : 50 మంది ఎం పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిశంబరు 23 : ప్రపంచ శాంతి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ చంద్రకు నోబిల్ శాంతి బహుమతి ఇవ్వాలని కోరుతూ 50 మంది పార్లమెంటు సభ్యులు సంతకాలు చేసి నోబిల్ కమిటీకి పంపారు.

వీరిలో శ్రీ వయలార్ రవి, శ్రీ సత్‌పాల్ కపూర్, శ్రీ కె. అక్కప్ప మరి పెక్కుమంది కాంగ్రెసు సభ్యులు ఉన్నారు.

ప్రపంచ శాంతి సాధన కోసం శ్రీ రమేశ్ చంద్ర అనేక అంతర్జాతీయ సదస్సులలో ప్రముఖపాత్రవహించారనిపేరు తెలియజేశారు.

# చేనేత పారిశ్రామికులకు కనీసవేతనం : శాసనం తేదలచినట్లు మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 23 : చేనేత పరిశ్రమకు ఆర్థిక సహాయ సంస్థ నొకదానిని ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిందనీ, చేనేత పారిశ్రామికులకు పెట్టుబడి సమకూర్చేందుకు ఒక కేంద్ర బ్యాంకును కూడా ప్రత్యేకంగా నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చేనేత పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఇక్కడ చెప్పారు అంతేగాక చేనేత పారిశ్రామికులకు — సహకార రంగంలో పనిచేస్తున్నా, సయ్యదేట్ రంగంలో పనిచేస్తున్నా — కనీస వేతనం నిర్ణయించేందుకు ప్రభుత్వం ఒక శాసనాన్ని కూడా తేదలచిందని మంత్రి వెల్లడించారు ప్రభుత్వం నిర్ణయించదలచిన కనీస వేతనం రు 200 నుంచి 250 వరకు ఉంటుందని చెప్పారాయన్, చేనేత పరిశ్రమలో ఉత్పత్తి దారులకు కనీసమైన లాభాలు, వినిమయదారులకు కనీసధర నిర్ణయించాలన్నది ప్రభుత్వ విధానమని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్‌కు 6 లక్షల చేనేత నూలు అవసరం కాగా, 1.5 లక్షల చేనేత నూలు మాత్రమే ఉత్పత్తి అవుతున్నదని, తమిళనాడు నూలు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవడం జరుగుతున్నది. ఇప





## విశాఖలో నావికా స్థావరం "శాతవాహన"కు ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 23: విశాఖ నౌకా స్థావరంలో స్థాపించిన నావికా శిక్షణ కేంద్రపు భారత నౌదళపు ప్రధానాధికారి అడ్మిరల్ సురేంద్రనాథ్ కోహ్లీ ప్రారంభోత్సవం గావించారు. ఈ శిక్షణ కేంద్రానికి ఐ. ఎన్. ఎస్. "శాతవాహన" అని నామకరణం చేస్తారు. ఆంధ్ర సాంప్రదాయాన్ని నాలుగు శతాబ్దాల కాలం పరిపాలించిన శాతవాహనుల కాలంలో విదేశాలతో నౌకా వాణిజ్యం విరివిగా సాగుతూ వుండేదని చరిత్ర తెలియచేస్తున్నది. శాతవాహనులకు బలమైన నౌకా దళం వుండేదని కూడా కొందరు చరిత్రకారులు తెలియచేస్తున్నారు.

అడ్మిరల్ కోహ్లీ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, ఈ ప్రాంతాన్ని పాలించిన వీరుడు యుగాన్ని స్థాపించిన శాతవాహనుల పేరు ఈ కేంద్రానికి పెట్టడం ఎంతో సముచితంగా వుందని అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు: "ఇప్పటివరకు వివిధ కేంద్రాలలో వివిధ శిక్షణ తరగతులు నిర్వహించడం అనే సాంప్రదాయం వుండేది. కాని ఈ 'శాతవాహన' శిక్షణ సముదాయంలో ఒకేచోట వివిధ శిక్షణ తరగతులు నిర్వహించబడతాయి. ఈ కేంద్రంలో అత్యంత ఆధునిక శిక్షణ పరికరాలు అందుబాటులో ఉంచబడతాయి. ఇక్కడ జలాంతర్గాములు, ఇతర యుద్ధ నౌకలను నడుపడంలోనూ, వాటిని మరమ్మత్తు చేయడంలోనూ కూడా నావికులకు శిక్షణ ఈయబడుతుంది. ఇదికాక యుద్ధ సమయాలలో అవసరం అయిన ప్రావీణ్యాన్ని కూడా పొందడానికి అవకాశాలు ఇక్కడ వుంటాయి" అన్నారు.

తూర్పుతీర నౌకాదళాధిపతి వైస్‌అడ్మిరల్ కె. ఎస్. కుంకర్ణి స్వాగతవచనాలు పలుకుతూ, విశాఖ నౌకాసీ వరం అభివృద్ధి లో ఈ శిక్షణ కేంద్రం ప్రారంభించడం ఒక పెద్ద ముందంజ అని అంటూ, ఈ 'శాతవాహన' శిక్షణ కేంద్రంలో 1000 మంది శిక్షణ పొందుతున్నవారికి, 100 మంది ఆఫీసర్లకి వసతి గృహాలు నిర్మించబడుతాయని, ఇతర కార్యక్రమాలకి రు. 10 కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు.

ఈ ప్రారంభోత్సవ సందర్భంలో తూర్పు తీరనావికాదళానికి చెందిన ముగ్గురు ఆఫీసర్లకి 'విశిష్ట సేవా మెడల్సు' బహూకరించబడ్డాయి.


సుఖదాంపత్యజీవితం పొందండి

నపుంసకత్వము, శుక్ల నష్టము, శీఘ్ర స్కలనము ప్రత్యేక సుఖవ్యాధులకుఉత్తమ చికిత్స సంప్రదించండి.
డా. రాయ్
(Govt. Regd) SexSpecialist
ఉదయం 8 నుండి 1.00కు,
సాయంత్రం 4నుండి రా. 9.30 వరకు.
రాయ్ మెడికల్ హాల్
గాంధినగర్, అలంకార్‌టాకీస్ ఎదుట.
విజయవాడ-3 Phone: 74658


## విద్యుదుత్పత్తి పెంపొందించే నూతన మార్గం

న్యూఢిల్లీ, డిశంబరు 23: ఒక్కరూపాయి అదనపు ఇంధనం అయినా వినియోగించనవసరం లేకుండా 1500 మెగావాట్ల అదనపు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చని నూతన ఉద్భవాలకు మండలి పరిశోధనల్లో తెలుస్తున్నది.

దేశంలో 40 దాకా వున్న పెద్ద పరిశ్రమలు ఇప్పటికన్న ఎక్కువ శక్తి ఉత్పత్తికి అదనపు జనరేటర్లను నెలకొల్పిన చక్షంలో ఇది సాధ్యమని తెలుపబడింది

ఈ పరిశ్రమలు శక్తి ఉత్పత్తికోసం బాయిలర్లు, కొలిమిలలో భొగ్గు లేక చమురును వినియోగిస్తాయి. అయితే ఆ విధంగా ఉత్పత్తి అయ్యే "స్టీమ్" శక్తి చాలా తక్కువ. ఈ స్టీమ్‌ను అధిక ఒత్తిడిలో ఉత్పత్తిచేయగలిగినట్లయితే, దీనిని అదనంగా విద్యుత్ ఉత్పత్తికికూడా వినియోగించగలదని జామియ ఉద్భవిత మండలి పరిశోధనలో వెల్లడయింది. దీనికి అదనపు ఇంధనం ఏమీ ఖర్చుకాదని, అయితే అధిక ఒత్తిడికి తట్టుకొనగల బాయిలర్లు, ఈ స్టీమ్ నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే టర్బయిన్లు అవసరమని ఈ మండలి తెలిపింది.

దీనివల్ల ఇంధనంలోని 90 శాతం శక్తిని వినియోగించుకొనడం సాధ్యమవుతుంది. ప్రస్తుతం పరిశ్రమలు 30 శాతం శక్తిని మాత్రం వినియోగించుకొనగలుగుతున్నాయి

## విజయవాడ వార్తలు

విజయవాడ గాంధినగరంలోని శ్రీ స్వామి వివేకానంద విజ్ఞాన మందిరంలో వివేకానంద యువ మహామండలి తరపున అగర్ కళాశాలపక్ష నాయకత్వ పోటీ ఈ నెల 15న జరిగింది. ఆరు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రధాన అధ్యాపకులు శ్రీ వి. వెంకటేశ్వర్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ప్రథమబహుమతి శ్రీ ఎస్.హాలే రామశర్మ, ద్వితీయ బహుమతి శ్రీ బి. శివ రామకృష్ణ, తృతీయ బహుమతి శ్రీ వి. వెంకటేశ్వర్లుకు లభించింది.

* * *

అమరజీవి పొట్టి శ్రీరాములు 22వ వర్ధంతి సందర్భముగా నీటి కాంగ్రెసు కార్యాలయంలో కార్యదర్శి శ్రీ చింతపల్లి రామచంద్రరావు శ్రీరాములు చిత్రపటానికిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధ్యక్షులు డా. దమ్మాలపాటి రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ కూచిపూడి చంద్రరావు, సభ్యులు శ్రీయుతులు వై. వి. రాఘవరావునాయుడు, గడ్డం జోసాతన్,ఆంధ్ర ప్రదేశ్ నాయీబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొరివాడ వెంకటదుర్గారావు ప్రభృతులు శ్రీరాములు చిత్రపటానికి పూలహారాలు వేసి 2 నిముషాలు మౌనం పాటించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు, శ్రీశ్రీరాములు చేసిన మహత్తర త్యాగానికి జోహార్లు అర్పించారు. న్యాయశాఖామంత్రి శ్రీ అనిపే పాషా కూడా వర్ధంతి సభకు హాజరైనారు.

* * *

ఆంధ్ర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ సమన్వయ సమావేశం ఇటీవల ఆంధ్ర షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులైన శ్రీ బి. భుజంగరావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్రంలోని స్టేడియంలను క్రీడా స్థలాలను క్రీడల కొరకే ఉపయోగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంను క్రీడలకు మాత్రమే వినియోగించాలని ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్‌ను, జిలా స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షుణ్ణి కోరారు.

ప్రాంతీయ స్పోర్ట్స్ కౌన్సిళ్లను ఏర్పాటు చేయాలని, క్రీడల నిమిత్తం కేటాయించిన డబ్బును రాష్ట్రంలో ఉభయ ప్రాంతాలతోనూ దామాషా ఖర్చు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ, కర్నూలు వంటి ప్రాంతీయ కేంద్రాలలో సమావేశాలు జరపాలని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిలు కోరారు. సాధకబాధకాలను ప్రభుత్వానికి నివేదించటానికి ఈ దిగువ వారితో ఎడిటింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు: బి.భుజంగరావు (షటిల్‌బ్యాడ్మింటన్) ముద్రం హనోక్ (కార్యదర్శి జి.ఎ. ఫుట్‌బాల్ అసోసియేషన్) కె.నాగేశ్వరరావు(ఆం.ప్ర. శారీరక సౌష్టవాభివృద్ధి సంఘ అధ్యక్షుడు) సి.హెచ్. శేషగిరిరావు(ఆం.ప్ర. వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి) యు. ఎస్. నారాయణరావు(ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్).

★ ★ ★

తంతి తపాలా సంఘ నిర్మాణంలో జరిగిన ఎస్. ఎస్. సి. టి. ఇ. అధ్యక్షులు శ్రీ జె. జి. బోస్ మృతికి సంతాప తంతి తపాలా ఉద్యోగుల సంఘం సభ్యులు కనబరిచిన గౌరవం అలరించింది.

★ ★ ★

ఆంధ్రప్రదేశ్ ముద్రణలో పనిచేసే ఎంప్లాయీస్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు టి. అంజనేయులు, సహకార ప్రాంతం ఉపాధ్యక్షులు పి.వి. సుబ్బారావు, కార్యదర్శి న్యాయవాదులు శ్రీ ఎం. యోగానంద్ మిగిలిన, ఆంధ్రపత్రిక కార్యదర్శి దేవిప్రసాద్ ప్రభుత్వం స్వాధీనపరచుకొనడమా, కేటాయింపులు సంతృప్తికరమైన పూర్తి వ్యయాన్ని ప్రభుత్వం భరించేట్లు చేయడమా చేయాలని ఇందుకు మంత్రులూ తమ పలుకుబడిని వినియోగించి ప్రయత్నించాలని మిగతా పత్రికల కార్మికులతో కలసి ఉద్యమించనున్నట్లు వెల్లడించారు. 500 మంది నిరుద్యోగులయ్యే ప్రమాదం వున్నదని తెలియ చేశారు.

## హర్యానాలో బీహారు తరహా ఉద్యమం: జనసంఘం ప్రకటన

### "సత్వర్" కాదు "శాతవాహన"

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, డిశంబరు 23: భారత నావికాదళం వారు విశాఖపట్నంలో నెలకొల్పిన నావికుల శిక్షణ స్థావరానికి "శాతవాహన" అని నామకరణం చేశారు. శాతవాహనులు నాలుగు దశాబ్దాలపాటు ఆంధ్ర సామ్రాజ్యాన్ని పరిపాలించిన విషయం అందరికీ తెలిసినదే. ఈ నావికా శిక్షణ కేంద్రం "శాతవాహన"కి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో భారత నావికా దళాధిపతి అడ్మిరల్ సురేంద్రనాథ్ కోహ్లీ తన ప్రసంగం అంతటా "సత్వర్" అంటూ ప్రస్తావించడం జరిగింది. ఇంతేకాకుండా వేడికమీదికి వచ్చిన తూర్పుతీర నౌకాదళాధిపతి వైస్—అడ్మిరల్ కుంకర్ణి, తదితర అధికారులు అంతా కూడా "సత్వర్" అంటూనే ప్రస్తావించడం జరిగింది.

సమావేశానంతరం భారత నావికాదళాధిపతి పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్ఠి జరుపుతున్న సందర్భంలో "ఆంధ్రపత్రిక" విలేఖరి ఈ విషయాన్ని అడ్మిరల్ కోహ్లీకి తెలియచేస్తూ, "సత్వర్" కాదు "శాతవాహన" అని చెప్పడం జరిగింది. కాని "సత్వర్ అనే మా వాళ్లంతా అంటున్నారే" అని అడ్మిరల్ కోహ్లీ తిరిగి అనడం జరిగింది. ఆ ప్రక్కనే వున్న పోర్టుట్రస్టు అధ్యక్షులు శ్రీ బి.కె.రావుగారిని నౌకాదళాధిపతికి చూపిస్తూ "ఆయన భాషావేత్త ఆయన్ని అడగండి" అని తిరిగి విలేఖరి అనగానే, శ్రీ బి. కె. రావుగారు కల్పించుకొని "సత్వర్‌కాదు, శాతవాహన అని పలకాలి" అని అన్నారు. దీనికి భారత నావికాదళాధిపతి తిరిగి జవాబిస్తూ, "ఈ పేర్లు పలకడం చాలాకష్టంగా వుంది. అయినా ఆఫీసర్లు పలకలేని ఇటువంటిపేర్లు ఎందుకు పెడతారో నాకు తెలియడంలేదు" అన్నారు. దానికి శ్రీ బి. కె. రావుగారు, తూర్పుతీరనౌకాదళాధిపతి శ్రీ కులకర్ణి, విలేఖరులూ గొల్లున నవ్వారు.

హిస్సార్, డిశంబరు 23 : హర్యానాలో కూడా బీహారు తరహా ఉద్యమాన్ని ప్రారంభించాలనిరాష్ట్ర జనసంఘం నిర్ణయించింది.

హర్యానాలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని తొలగించడానికి, అధిక ధరలకు, ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగాను ఈ ఉద్యమాన్ని జరపాలని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

హర్యానా వచ్చినప్పుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఇటీవల జరిగిన దాడి గురించి న్యాయ విచారణజరిపించాలనియువసమ్మేళన్‌లోకోరారు.

విద్యావిధానంలోను, ఎన్నికల శాసనాలలోను సంస్కరణలు తేవాలని, 18 సంవత్సరాల వయస్సు గల వారికి వోటింగ్ హక్కు ఇవ్వాలని ఈ సమ్మేళన్ కోరింది.

ఆ తర్వాత హరిజన సమ్మేళన్ జరిగింది దీనికి మాజీ ఎం. పి శ్రీ సూరజభాన్ అధ్యక్ష తవహించారు.

హరిజనులకు కేటాయించిన భూములను, స్థలాలను కాంగ్రెసు నాయకులు, శాసనసభ్యులు స్వాహా చేశారని దీనిపై ఉన్నత స్థాయిలో దర్యాప్తు జరిపించాలని ఈ సమ్మేళన్ కోరింది


గోల్డ్ బాండ్ ధర్మేంద్ర నటించిన రేషమ్ కి డోరి కలర్
విజయకేడ: అప్సర(R.C.) వైజాగ్ నవరంగ్
జిలక్స్ పిక్చర్స్ రిలీజ్

తప్పక చూడండి
నగరంలో మహా "దేవదాసు" అభినవ "దేవదాసు"గా రణధీర కపూర్‌ను తప్పక చూడండి!
విజయకుమారి : శ్రీమతి విజయకుమారి A/c
ప్రేమనాథ్ : శ్రీ ప్రేమనాథ్ A/c
సూర్యకాంతం : శ్రీమతి సూర్యకాంతం
సాయిబాబు : శ్రీ సాయిబాబు
25-12-74 నుండి కాపిటల్, రాజరాజేశ్వరి, దీపక్‌లలో A/c
హోలీ ఉత్సవాయి
నిర్మాత: శ్రీ వి. వెంకటేశ్వర్లు
దర్శకత్వం: శ్రీ వి. మధుసూదన్ రావు
సంగీతం: శ్రీ ఎస్. రాజేశ్వరరావు
ఈ చిత్రానికి కథ, మాట, పాట, సంగీతం: కవిరత్న కొసరాజు రాఘవయ్య చౌదరి

క్రిస్మస్ సందర్భంలో సరికొత్త వెరైటీలు!
పండుగ సందర్భంలో లేటెస్ట్ డిజైన్స్‌లో చీరలు, సూటింగులు, షర్టింగులు వచ్చియున్నవి!
ఆధునిక వస్త్రాలకు ఆధునాతన షోరూమ్!
ఫోన్: 74401
శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్ బీసెంట్‌రోడ్ విజయవాడ-2



రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!
రేపు మూడుమతాల పండుగలు!
మూడుమతాల సమ్మేళనం!
మూడుమతాలవారికి నచ్చే చిత్రం!
పద్మశ్రీ శివాజీగణేశన్ నటించిన
తిరుగుబాటు వీరుడు
ఈ దిగువ కేంద్రములలో....
*విజయవాడ: శ్రీలక్ష్మి
*గుంటూరు: రాధాకృష్ణ & జ్యోతి
*రాజమండ్రి: అశోక్
*కాకినాడ: సినిమా మెజెస్టిక్
*పాలకొల్లు: రత్నం
*హైదరాబాద్: కమల్
ఈస్ట్‌మన్‌కలర్
27-12-74 హైదరాబాద్: లిబర్టీ
మరియు నైజాం ప్రాంతాలలో: అలంకార్
నిర్మాత: A.C. త్రిలోక్‌చందర్, రాజశ్రీ
రచన: K. తిరుపతివెంకటస్వామి
దర్శకత్వం: నిర్మలాంబ
DEVI



ARLEM
it has the party spirit
Arlem Breweries Limited, Arlem, Goa.
PILSNER
ARLEM
BEER
ARLEM BREWERIES LIMITED, ARLEM, GOA.
JAISONS 3252



మచ్చలేని పలక



1956 సంవత్సరం నుండి-అప్పటికి ఒక చిన్న చిట్ ఫండ్ కంపెనీ మాత్రమే-నేటి వరకూ మేము గర్వించదగ్గ అంశం ఎటువంటి మచ్చలేని నిర్వహణ. లోపరహితమైన విధి నిర్వహణ. అదే మా సంస్థను నిలబెట్టగలిగింది.

సుదర్శన్-అభ్యుదయానికి సంకేతమైన చిట్.

సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్
(సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్‌కు ఉప సంస్థ)
రిజిస్టర్డు ఆఫీసు : కాలికట్-673011.
సెంట్రల్ ఆఫీసు : 16/1. వైట్స్ రోడ్, మద్రాసు 600014
ARIES 82-204 A


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.